News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :281 | ఖమ్మం | గురువారం, నవంబర్ 12, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



మేధో సంపత్తి వివాదాలకు ఆ హైకోర్టే శరణ్యం అనుకోవడం భ్రమ

- 'ఫోరమ్ షాపింగ్'పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఫోరమ్ షాపింగ్ లేదా లిటిగేషన్ టూరిజం పోకడలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- కర్ణాటక, తమిళనాడుకు చెందిన సంస్థల వివాదాన్ని ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేయడంపై ఆక్షేపణ
- సంబంధిత ఐపీ దావాను ఢిల్లీ నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసిన సుప్రీం ధర్మాసనం
- హైకోర్టుల మధ్య ఎలాంటి అంతరాలు, క్రమానుగత వ్యత్యాసాలు ఉండవని స్పష్టీకరణ



కుల్గామ్‌లో సీఆర్‌పీఎఫ్ శిబిరంపై ఉగ్రదాడి

- ముగ్గురు జవాన్లకు గాయాలు!
- చెక్‌పోస్టు వద్ద మోటార్‌సైకిల్‌పై వచ్చి కాల్పులు.. ఇద్దరి పరిస్థితి విషమం!

తమ్మిడికుంటకు పునర్జీవం!

- 14 ఎకరాల నుంచి తిరిగి 30 ఎకరాలకు విస్తరణ.. రూ.20 కోట్లతో అభివృద్ధి
- చెరువుల పరిరక్షణకు రాజకీయాలకతీతంగా సహకరించాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- నాగార్జున ఉదారత అభినందనీయం.. నిజ జీవితంలోనూ హీరోనేనని ప్రశంస
- త్వరలో తమ్మిడికుంట వద్దే సినిమా షూటింగ్: అక్కినేని నాగార్జున
- ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇళ్లు కోల్పోయిన 34 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు



వైభవం తీసుకొచ్చేలా హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో 14 ఎకరాల నుంచి తిరిగి 30 ఎకరాల విస్తీర్ణానికి పునరుద్ధరించిన చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి - మిగతా 3లో

హైదరాబాద్:

హైదరాబాద్‌లో చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో మరో కీలక ముందడుగు పడింది. ఆక్రమణలతో కుంచించుకుపోయిన మాదాపూర్‌లోని తమ్మిడికుంట చెరువుకు తిరిగి పూర్వ



తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులు

- వచ్చే ఏడాది నుంచే 10+2 విధానం!
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త విద్యా విధానం అమలు చేయాలని సీఎం ఆదేశాలు
- 9 నుంచి 12వ తరగతి వరకు ప్రత్యేక విద్యా ప్రణాళిక
- 12వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం
- విద్యార్థులకు నష్టం కలగకుండా సంస్కరణలు చేపట్టాలి: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ విద్యారంగంలో కీలక సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే రాష్ట్రంలో 10ం2 విద్యా విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధునిక అవసరాలు, మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని సూచించారు. బోధి పెవిలియన్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. తొమ్మిదో తరగతి నుంచి - మిగతా 3లో



రైతులకు కేంద్రం భారీ ఊరట..

- రూ.62,370 కోట్ల ఎరువుల సబ్సిడీకి ఆమోదం!
- రబీ 2026-27 సీజన్‌కు భారీగా నిధుల కేటాయింపు..
- డీఏపీ బస్తా ధర రూ.1,350గానే కొనసాగింపు!
- ముద్రా రుణాలకు మరో ఐదేళ్ల పొడిగింపు..
- స్టాండప్ ఇండియా పథకానికీ గ్రీన్ సిగ్నల్!
- యుగే యుగీన్ మ్యూజియానికి రూ.3,230 కోట్లు..
- నోయిడా మెట్రో విస్తరణకు రూ.2,390 కోట్లు!

రామమందిర విరాళాల లెక్కలు బయటపెట్టాలి

- విరాళాల సేకరణ నుంచి లెక్కింపు వరకు అవకతవకల ఆరోపణలు..
- సమగ్ర దర్యాప్తునకు జైరాం రమేశ్ డిమాండ్!
- 2021లోనే అక్రమాలపై ఫిర్యాదు చేశారంటూ ప్రస్తావన..
- ఫిర్యాదు చేసిన అధికారినే తొలగించారని ఆరోపణ!
- ఎస్ఐటీ నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదు?
- మోదీ, యోగి ప్రభుత్వాలపై కాంగ్రెస్ నేత ప్రశ్నలు!





విదేశీయులకు వీసా విధానంలో భారీ మార్పులు

- 13 కేటగిరీలు 9కి కుదింపు!
- ఉప విభాగాలు 49 నుంచి 23కి తగ్గింపు..
- దరఖాస్తు ఫారాల్లో 70 శాతం వరకు ఫీల్డ్స్ తొలగింపు!
- వీసా ప్రక్రియను సరళతరం చేసిన కేంద్ర హోం శాఖ..
- విదేశీ సందర్శకులకు మరింత సులభంగా అనుమతులు!

ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లా?

- నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ ఆగ్రహం
- కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు..
- ఇది ప్రకృతి కరువు కాదు, పాలకులు తెచ్చిన కరువు
- కన్నెపల్లి పంపులు ఎందుకు ప్రారంభించడం లేదు?
- రైతుల కన్నీళ్ల కంటే నా గడ్డంపైనే సీఎం దృష్టి: కేటీఆర్
- పెండింగ్ రుణమాఫీ పూర్తి చేయాలి.. వ్యవసాయ రుణాలు రీషెడ్యూల్ చేయాలి



నిర్మల్

రైతుల సంక్షేమం కంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజకీయాలే ముఖ్యమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి ఒక్కటే కారణం కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా కారణమని ఆరోపించారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నీటిని ప్రాజెక్టుల ద్వారా ఎత్తిపోస్తుంటే.. తెలంగాణలో మాత్రం అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకోవడం లేదని మండిపడ్డారు. బుధవారం నిర్మల్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు గర్జన మహాసభలో ఆయన మాట్లాడారు. పట్టీసీమ వద్ద ఏపీ నీటిని ఎత్తిపోస్తుంటే, కన్నెపల్లి వద్ద తెలంగాణ ప్రభుత్వం పంపులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లు ఎందుకని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుల కన్నీళ్లు తుడవాల్సిన సీఎం.. తన గడ్డం - మిగతా 3లో



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థులను గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ ఫ్యూజ్ ఎగిరిపోయింది.. కొత్త తరాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత రైతన్నల మీద ఉన్నది
- అధికార పార్టీకి, మొద్దు నిద్రలో ఉన్న విపక్షాలకు బుద్ధి చెప్పేందుకు ఈ ఎన్నికలు మంచి అవకాశం
- గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా ఓటరుగా ఎన్ రోల్ చేసుకోవాలి
- డబ్బులు తీసుకొని గ్రాడ్యుయేట్లు ఓట్లు వేస్తారన్న అపవాదును తొలగించాలి - మిగతా 2లో...



అయోధ్యలో అద్భుత రామ్ దర్బార్

- 220 టన్నుల ఇసుకతో ప్రపంచ రికార్డు!
- 58 అడుగుల పొడవు.. 20 అడుగుల ఎత్తుతో భారీ సైకత శిల్పం!
- ఏడు రోజుల పాటు శ్రమించిన కళాకారుడు మధురేంద్ర కుమార్ బృందం..
- బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు!
- సరయూ తీరంలో కనువిందు చేస్తున్న రామమందిర నమూనా..

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ నగరాల హవా.. విశాఖకు అగ్రతాంబూలం

- స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26 ర్యాంకింగ్స్
- 10 లక్షల జనాభా కేటగిరీలో గ్రేటర్ విశాఖకు మొదటి స్థానం
- దేశంలోనే 3వ అత్యంత స్వచ్ఛమైన నగరంగా విజయవాడ
- 3 నుంచి 10 లక్షల జనాభా విభాగంలో గుంటూరుకు 3వ ర్యాంకు
- దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా నవీ ముంబై ఎంపిక



తమ్మిడికుంటకు పునర్జీవం!

-మొదటిపేజీ తరువాయి

సినీనటుడు అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరయ్యారు. చెరువు అభివృద్ధికి నాగార్జున అందించిన సహకారాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు.

మంచి నిర్ణయాలతో తరాలకు మేలు

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు తీసుకునే కొన్ని నిర్ణయాలు కొందరికి ఇబ్బందులు, నష్టాలు కలిగించవచ్చని, అయితే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే మంచి నిర్ణయాలు భవిష్యత్ తరాలకు మేలు చేస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసుకోవచ్చని, అభివృద్ధి విషయంలో మాత్రం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హైటెక్ సిటీతో పాటు తమ్మిడికుంట కూడా హైదరాబాద్ అభివృద్ధికి గుర్తుగా నిలవాలని ఆకాంక్షించారు. ఐటీ ఉద్యోగులు 'వర్క్ ఫ్రమ్ తమ్మిడికుంట' అని చెప్పుకునే స్థాయిలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువుకు భద్రత కల్పించడంతో పాటు సందర్శకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

1,372 చెరువుల్లో సగం కనుమరుగు

హైదరాబాద్ నగర విస్తరణలో చెరువులు కనుమరుగవుతున్న తీరుపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకప్పుడు సుమారు 1,372 చెరువులు ఉండగా, వాటిలో దాదాపు సగం కనుమరుగయ్యాయని పేర్కొన్నారు. నీటి వనరుల నివాసాలను మనం ఆక్రమిస్తే.. చివరకు ఆ నీళ్లే మన జీవితాలను ప్రభావితం చేస్తాయని హెచ్చరించారు.

హైదరాబాద్ నాగరికత మూసీ నది పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. చెరువులు, నదులు నగరానికి జీవనాధారమని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

నాగార్జున నిజ జీవితంలోనూ హీరోనే

తమ్మిడికుంట అభివృద్ధికి సినీనటుడు అక్కినేని నాగార్జున రెండు ఎకరాల స్థలాన్ని ఉదారంగా అందించారని సీఎం వెల్లడించారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలోనూ నాగార్జున హీరో అని ప్రశంసించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఆయన అందించిన సహకారం అభినందనీయమన్నారు.

మూసీ ప్రక్షాళనపై సీఎం కీలక వ్యాఖ్యలు

మూసీ నది కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు శాపంగా మారిందని సీఎం అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా మూసీ కాలుష్యాన్ని తమపైకి వదిలారని నల్గొండ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనకు ఎలాంటి స్వార్థం లేదని, ఎవరిపైనా కోపం లేదని.. ప్రకృతిని రక్షించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూసీ పునరుద్ధరణలో ఎవరికీ అన్యాయం జరగకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు



వ్యక్తిగత బేషజాలను పక్కనపెట్టి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. మూసీకి సంబంధించి 21 కిలోమీటర్ల మేర పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఇప్పటికే అనుమతులు వచ్చాయని, టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. ఇది కేవలం మూసీ సుందరీకరణ కార్యక్రమం కాదని, నది పునరుజ్జీవం, ప్రక్షాళన లక్ష్యంగా చేపడుతున్న చర్య అని వివరించారు. హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

తమ్మిడికుంట వద్దే షూటింగ్ చేస్తా: నాగార్జున

నగరంలోని చెరువులను పునరుద్ధరించడం ఎంతో అవసరమని సినీనటుడు అక్కినేని నాగార్జున అన్నారు. హైదరాబాద్ పరిధిలో సుమారు రెండు వేల చెరువులు ఉన్నాయని, వాటిని కూడా తమ్మిడికుంట తరహాలో అభివృద్ధి చేస్తే నగర నీటి అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. గతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువుల్లోకి నీరు వెళ్లకుండా రోడ్లపై నిలిచిపోయేదని, తాను కూడా శిల్పారామం సమీపంలో ట్రాఫిక్‌లో పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నానని గుర్తుచేశారు. తమ్మిడికుంట పునరుద్ధరణతో పరిసరాలు అందంగా మారాయని చెప్పారు. చెరువు నిండుగా మారిన తర్వాత ఇక్కడ సినిమా షూటింగ్ కూడా చేస్తానని ప్రకటించారు. మూసీ నది పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

యువత నుంచి చెరువుల పరిరక్షణకు మద్దతు

తమ్మిడికుంట అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్యమంత్రికి వివరించారు. ఏడాదిన్నర వ్యవధిలోనే చెరువు పునరుద్ధరణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువులోకి చేరాల్సిన నీరు రోడ్లపై నిలవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడేవని వివరించారు. చెరువుల పరిరక్షణకు యువత నుంచి విశేష మద్దతు లభిస్తోందని చెప్పారు. జెన్ జీతో పాటు జెన్ ఆల్ఫా తరానికి చెందిన యువత కూడా నీటి వనరుల పరిరక్షణకు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. జీవించే హక్కు తమకూ ఉందంటూ యువత ర్యాలీలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించారు.

వాకింగ్ ట్రాక్.. రోజ్ గార్డెన్.. యోగా వేదిక

తమ్మిడికుంటను సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో పునరుద్ధరించగా, చెరువు చుట్టూ 1.2 కిలోమీటర్ల పొడవున వాకింగ్ ట్రాక్ నిర్మించారు. ట్రాక్ ఇరువైపులా మొక్కలు నాటి ల్యాండ్‌స్కేపింగ్ చేశారు. సందర్శకుల కోసం బెంచీలు, యోగా వేదిక, రోజ్ గార్డెన్ ఏర్పాటు చేశారు. చెరువు పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దారు.

34 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు

చెరువుల అభివృద్ధిలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోని గుడిసెలను తొలగించాల్సి రావడంతో ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం పునరావాస చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్దచెరువు పరిధిలో ఇళ్లు కోల్పోయిన 34 మందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. చెరువుల పరిరక్షణతో పాటు ప్రభావిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు కార్యక్రమంలో వెల్లడించారు.

తెలంగాణ విద్యారంగంలో కీలక మార్పులు..

-మొదటిపేజీ తరువాయి

పన్నెండో తరగతి వరకు విద్యను ఉన్నత విద్యా దశగా పరిగణించి, విద్యార్థులకు ప్రత్యేక బోధనా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. ఈ తరగతుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు తగిన విద్య అందించాలని స్పష్టం చేశారు.

12వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి

కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి పెట్టాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. పన్నెండో తరగతి నుంచి నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చేలా విద్యా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. చదువు పూర్తయ్యే సమయానికి విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా చర్యలు తీసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దాలి

నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన బోధనా ప్రమాణాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.

ఒక్క విద్యార్థికీ నష్టం జరగకూడదు

విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చే సమయంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్త విధానం అమలుతో ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకూడదని స్పష్టం చేశారు. సంస్కరణలు విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని, అమలుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో దెబ్బకు యాసంగి వరిసాగుకు బ్రేక్!

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం ప్రస్తుతం ఆరుతడి పంటల సాగుకే రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

వరి సాగులో భారీ వెనుకంజ

గతేడాది ఇదే సమయానికి సుమారు లక్ష ఎకరాల్లో వరి సాగు పనులు ప్రారంభమయ్యాయి. ఈసారి మాత్రం వరి నాట్లు ఇంకా పెద్దగా ఊపందుకోలేదు. ఈ నెల 10వ తేదీ మంగళవారం నాటికి వరి నాట్లు ప్రారంభమైనట్లు పెద్దగా నమోదు కాలేదని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. నిజామాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాల్లో రైతులు ఇప్పుడిప్పుడే వరినార్లు పోస్తున్నట్లు తెలిపారు. సాధారణంగా అక్టోబర్ చివరి వారం నుంచే రైతులు వరినార్లు పోసి, నవంబర్ మొదటి వారం నుంచి నాట్లు ప్రారంభిస్తారు. అయితే ఈసారి నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొనడంతో రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. నీరు అందుబాటులో లేకపోతే పెట్టుబడి నష్టపోతామనే భయంతో వరి సాగును వాయిదా వేస్తున్నారు.

మొత్తం సాగు విస్తీర్ణంపైనా ప్రభావం

వర్షాభావ పరిస్థితులు వరి పంటతో పాటు మొత్తం సాగు విస్తీర్ణంపైనా ప్రభావం చూపుతున్నాయి. గతేడాది ఇదే సమయానికి సుమారు 5.60 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈసారి దాదాపు 3.90 లక్షల ఎకరాల మేర సాగు తక్కువగా నమోదైనట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. వానాకాలం సీజన్‌లోనూ గతేడాదితో పోలిస్తే మొత్తం పంటల సాగు విస్తీర్ణం 8 శాతం తగ్గగా, వరి సాగు విస్తీర్ణం 18 శాతం మేర తగ్గినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. యాసంగిలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుండటం వ్యవసాయ రంగంపై ఆందోళన కలిగిస్తోంది.

నూనెగింజలు, పప్పుధాన్యాల వైపు మొగ్గు

నీటి వినియోగం తక్కువగా ఉండే పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటివరకు 66,532 ఎకరాల్లో నూనెగింజల పంటలు సాగు చేశారు. ఇందులో వేరుశనగ 63,306 ఎకరాల్లో, కుసుమ 2,373 ఎకరాల్లో సాగవుతోంది. పప్పుధాన్యాల సాగు 57,337 ఎకరాలకు చేరింది. ఇందులో శనగ 42,366 ఎకరాల్లో, మినుములు 11,600 ఎకరాల్లో, పెసలు 2,006 ఎకరాల్లో సాగవుతున్నాయి. కందులు, ఉలవలు, బెబ్బర్లు కూడా అక్కడక్కడా సాగు చేస్తున్నారు.

మొక్కజొన్న, జొన్నలకూ ప్రాధాన్యం

ఆరుతడి పంటల్లో భాగంగా రైతులు మొక్కజొన్న, జొన్న సాగుపైనా దృష్టి సారిస్తున్నారు. ఇప్పటివరకు 21,044 ఎకరాల్లో మొక్కజొన్న, 12,124 ఎకరాల్లో జొన్న పంటలు సాగవుతున్నాయి. మిగిలిన విస్తీర్ణంలో పశుగ్రాసం, ఇతర పంటలను వేస్తున్నారు.

నీటి లభ్యతపై రైతుల్లో ఆందోళన

వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరం కావడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వెనుకంజ వేస్తున్నారు. జలాశయాల్లో నిల్వలు, భూగర్భ జలమట్టాలు, విద్యుత్తు సరఫరా పరిస్థితులు అనుకూలంగా లేకపోతే పంట మధ్యలోనే నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అందుకే పెట్టుబడి నష్టాలను తగ్గించుకునేందుకు ఆరుతడి పంటలను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వం కూడా నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రైతులకు పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, మార్కెటింగ్, కనీస మద్దతు ధరపై స్పష్టమైన మార్గదర్శకాలు అందితే యాసంగి సాగులో ఇబ్బందులను కొంతవరకు అధిగమించే అవకాశం ఉంటుంది.

బీజేపీ పాలిత గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్ ఎందుకు తొలగించటం లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు. సచార్ కమిటీ సూచన మేరకు మైనార్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిందన్నారు. దీంతో మైనార్టీలకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. బంజారాహిల్స్‌లో జాతీయ విద్యా, మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. మైనార్టీశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆ శాఖ మంత్రి అజారుద్దీన్?తో కలిసి పరిశీలించారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ తొలగించాలని బీజేపీ డిమాండ్? చేస్తోందని సీఎం చెప్పారు. గుజరాత్‌లోనూ మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్నారని, మరి అక్కడెందుకు తొలగించడం లేదని నిలదీశారు. గుజరాత్‌లో తొలగించడం లేదు కానీ, తెలంగాణలో రిజర్వేషన్?లు తీసేస్తామని బీజేపీ నేతలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలను ఓటుహక్కుకు కూడా దూరం చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. సర్ పేరిట మైనార్టీలు, ఎస్టీలు, ఆదివాసీలు, పేదల ఓట్లను భారీగా తొలగిస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ రాజకీయం చేస్తోంది

కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోందన్న రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీని ఓడించి గద్దె దించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. దిల్లీకి వెళ్లి మోదీ ఎదుట సాగిలపడిందో ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కొందరు నేతలు మైనార్టీల ముందు ఒకలా దిల్లీకి వెళ్లాక మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మోదీ ముందు తలవంచే పార్టీలకు కాంగ్రెస్ భిన్నంగా ఉంటుందని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లపైనా బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు.

నైట్ ఎకానమీ పెరుగుతుంది

మైనార్టీ విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తోందని, క్రికెట్‌లో రాణించిన సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి గౌరవించామన్నారు. షబ్బీర్, అజారుద్దీన్, ఫిరోజ్‌ఖాన్‌కు టికెట్లు ఇచ్చామని, వాళ్లు గెలవకపోయినా, ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని గుర్తు చేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని, మీరాలం చెరువును అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మూసీలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తున్నామని, మూసీ సుందరీకరణ పూర్తయితే మూసీ, పాతబస్తీని చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తారని వెల్లడించారు. మూసీ సుందరీకరణ పూర్తైతే హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా అభ్యర్థులను గెలిపించండి

సి కె న్యూస్ ప్రతినిది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ కొల్లూరితో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్యూజ్ ఎగిరిపోయిందని.. పాలం కాడ ప్యూజ్ ఎగిరిపోతే రైతులు కొత్త ప్యూజ్ వేసినట్టు కొత్త తమ పార్టీ అభ్యర్థులకు రైతన్నలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎన్నో హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు, నిద్రావస్థలో ఉన్న ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేందుకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను విద్యావంతులు అవకాశంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్లంతా కచ్చితంగా ఓటరుగా ఎన్ రోల్ చేసుకొని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి ఆకాశ్ కొల్లూరి, నల్గొండ- ఖమ్మం- వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి డాక్టర్ శ్రీకాంత్ గౌడ్ ను గెలిపించాలని కోరారు.



తెలంగాణ రక్షణ సేన మహిళా నాయకులు ఈరోజు తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థులు చదువుకున్న యువకులని, ఒకరు ఉస్మానియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ కాగా మరొకరు కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఉద్యమకారులని చెప్పారు. వారికి పొలిటికల్ గా ఫైనాన్షియల్ గా ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేదని.. ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పం మాత్రం ఉందన్నారు. సామాజిక చైతన్యం కోసం ఎమ్మెల్సీ ఎన్నికల యుద్ధరంగంలోకి దిగుతున్నామని, ఆడబిడ్డలు, అన్నాదమ్ములు అందరూ తమ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయంలో భాగంగా తాము ఇద్దరు బీసీలకే అవకాశం కల్పించామన్నారు. ఆకాశ్ కొల్లూరి కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన వారని.. గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా కుమ్మరి సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేదని, తాము ఆ కులం నుంచి అభ్యర్థిని పోటీకి దించామన్నారు.

డబ్బులు తీసుకుంటారనే అపవాదు తొలగించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు కూడా డబ్బులు తీసుకుని ఓటు వేస్తారన్న ఉద్దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. రెండు వందల కోట్లు ఖర్చు పెట్టయినా సరే తమ అభ్యర్థులను గెలిపించుకుంటామని ముఖ్యమంత్రి చెబుతున్నాడని ధ్వజమెత్తారు. గ్రాడ్యుయేట్లు డబ్బులు తీసుకుంటారనే అపవాదు తొలగించుకోవాల్సిన అవసరముందన్నారు. గ్రాడ్యుయేట్లే డబ్బులు తీసుకోని ఓటు వేస్తే వ్యవస్థలో అవినీతి మరింత పెరుగుతుందన్నారు. తన మాటలు కఠినంగా ఉన్న సరే గ్రాడ్యుయేట్లు తమపై ఉన్న అపవాదును తొలగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 80 లక్షల మంది ఏదో ఒక డిగ్రీ ఉన్న వాళ్లేనని, వారంతా కూడా ఆలోచించి ఓటు వేయాలన్నారు. శాసన మండలిలో మొత్తం 40 మంది సభ్యులుంటే అందులో గ్రాడ్యుయేట్ల ద్వారా ఎన్నికయ్యేది ముగ్గురు మాత్రమేనని చెప్పారు. ఆ ముగ్గురిని మన కోసం పనిచేసే వాళ్లను ఎన్నుకోవాల్సిన అవసరముందన్నారు. శాసన మండలిలో ప్రస్తుతం ప్రతిపక్షం లేని పరిస్థితి నెలకొందని.. బీఆర్ఎస్ సభ్యులు సగానికి పైగా కాంగ్రెస్ లో చేరిపోయారని గుర్తు చేశారు. బీజేపీ సభ్యులు కాంగ్రెస్ తో లోపాయికారి ఒప్పందంలో ఉన్నారని తెలిపారు. మండలిలో ప్రతిపక్షం అవసరముందని.. ప్రజల కోసం గొంతెత్తే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతిపక్షంగా గ్రాడ్యుయేట్ల తరపున పోరాటం చేస్తామన్నారు

మా అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడుతాం

రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తెలంగాణలోని మూడో వంతు ప్రాంతంలో ఎన్నికల వాతావరణం ఉందని చెప్పారు. దాదాపు 75 నియోజకవర్గాల్లో ఎన్నికలు ఉంటాయని తెలిపారు. మా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామన్నారు. ఇవ్వాళ్టి నుంచి తాము యుద్ధరంగంలోకి దిగుతున్నామన్నారు. తమ యుద్ధం ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం, నదీ జలాల సాధన కోసం, ప్రభుత్వం ఎగొట్టిన హామీల అమలు కోసం ఉంటుందన్నారు. రాష్ట్రంలో తామే ప్రతిపక్షంగా మారి ప్రతి సమస్యపై పోరాటం చేయటంతో పాటు దానికి ప్రభుత్వానికి పరిష్కారం కూడా చూపిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో భావస్వారూప్యత ఉన్న పార్టీల మద్దతు కోరుతామని చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లు ఉన్న లేకపోయినా సరే మా పార్టీ తరపున 33 నుంచి 50 శాతం సీట్లు ఇస్తామన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి మహిళ అభ్యర్థినే పోటీలో పెట్టాల్సి ఉన్నప్పటికీ సామాజిక న్యాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశంతో బీసీ అభ్యర్థికి సీటు ఇచ్చామన్నారు. తమ పార్టీ గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందని.. ఈసీ నుంచి మంచి నిర్ణయమే వస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. మీడియా సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్ చార్జీలు డాక్టర్ రఘు, సయ్యద్ ఇస్మాయిల్, జిల్లాల ఎన్నికల కో ఆర్డినేటర్లు గొంగళ్ల రంజిత్, అర్చనా సేనాపతి, వాసిలి చంద్రశేఖర్, రామ్ కళ్యాణ్ చల్లా, మతిన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్ల తాత్కాలికంగా స్వాధీనం
- పత్రాలు లేని 6 వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- బెల్ట్ షాపులో 70 మద్యం బాటిళ్లు స్వాధీనం
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -- అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
- జైనథ్ సీఐ జి. శ్రవణ్



సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో జైనథ్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా ఉదయం 5 గంటల నుండి తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా 81 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, 2 ట్రాక్టర్లను తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు లేని 6 వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యలు చేపట్టారు. అదేవిధంగా గ్రామంలోని బెల్ట్ షాపులో 70 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ ఎస్ఐ పి. గౌతమ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్ గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్ల తనిఖీ
- 85 ఈ-చలాన్ కేసుల్లో రూ.16,570/- జరిమానా చెల్లింపు
- రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచన
- గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
- ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్



సికె.న్యూస్. ఇచ్చోడఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామంలో ఇచ్చోడ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో ఉదయం 5 గంటల నుండి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, 2 కార్లను తనిఖీ చేసి వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనాల ఈ-చలాన్లను పరిశీలించగా 85 కేసులకు సంబంధించి రూ. 16,570/- జరిమానాలను వాహనదారులు చెల్లించడం జరిగింది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, నంబర్ ప్లేట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, గుడుంబా వంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఐ విష్ణు ప్రకాష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రుక్మాపూర్ లో భాగ్య వివాహాలపై అవగాహన

హిమా భార్గవి మండల ప్రత్యేక అధికారి,



(సీ కే న్యూస్)చేగుంట : చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీ,డబ్ల్యూ,ఓ) హిమభార్గవి ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాల నివారణ, బాలికల విద్య ప్రాముఖ్యత, బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండని బాలికలకు, 21 సంవత్సరాలు నిండని బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా కొనసాగించేందుకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హిమ భార్గవి, ఎంపీడీవో టీ చిన్నారెడ్డి, ఎంపీఓ ఏ ప్రకాష్, ఏపీఓ టి శ్వేత, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ, ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ తివారి, ఏఈఓ, సర్పంచ్ కంచనపల్లి నవీన్, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి బాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో గ్రామ సమైక్య భవనానికి ఘనంగా శంకుస్థాపన

శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నవంబర్ 11: మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం నిర్మించనున్న గ్రామ సమైక్య (వి.ఓ) భవనానికి ఘనంగా శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి . ప్రత్యేక పూజలు నిర్వహించి భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు హాజరై శంకుస్థాపన కార్యక్రమములో పాల్గొని

మాట్లాడుతూ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేకంగా సొంత భవనం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, ఇతర సమాఖ్య కార్యకలాపాలను ఒకే వేదికపై నిర్వహించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమంలో , సీపీఐ మండల నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్. మురళి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లెం చిన్న పుల్లయ్య, మాజీ సర్పంచ్ తిరుపతి గోవిందరావు, వార్డు సభ్యులు కొర్లపాటి చిరంజీవి, శీలం బలరామ్, పగిడిపల్లి రామారావు, , ఫీల్డ్ అసిస్టెంట్ కర్లపూడి లక్ష్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

ఇంకుడు గుంతలను పరిశీలించిన,ఎంపీడీవో చెన్నారెడ్డి,



- ఎల్ నీ నో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి,
- వరిసాగు వద్దు, ఆరు తారీ పంటలు మేలు,
- ప్రభుత్వానికి సహకరించాలి,
- రుక్మాపూర్, ఉల్లితిమ్మాయిపల్లిలో ఎల్ నినో గ్రామసభలు

(సీ కే న్యూస్)చేగుంట : చేగుంట మండలంలోని రుక్మాపూర్, ఉల్లితిమ్మాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎల్ నినో గ్రామసభలకు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడి, తాగునీటి సంరక్షణ, వ్యవసాయంపై పడే ప్రభావం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు.ఈ గ్రామసభల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులు, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడి, తాగునీటి సంరక్షణ, వ్యవసాయంపై పడే ప్రభావం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు.ఈ గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారి హిమ భార్గవి, ఎంపీడీవో టీ చిన్నారెడ్డి, తహసిల్దార్ బాల్ లక్ష్మి,ఎంపీఓ ఏ ప్రకాష్, ఏపీఓ టి శ్వేత, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ, ఇరిగేషన్ ఏఈ సిద్ధార్థ తివారి , పశు వైద్యాధికారి, ఏఈఓ తుల రమణ, సర్పంచ్ లు కంచనపల్లి నవీన్, కుమ్మరి సత్యనారాయణ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాలు, స్వాతి గ్రామస్తులు పాల్గొన్నారు.

పాతర్లపాడు గ్రామంలో ఓబిన్ బోయిన సర్పంచ్ లక్ష్మి అచ్చయ్య ఆధ్వర్యంలో.

మిషన్ భగీరథి మంచినీటి పొదుపుపై అవగాహన సదస్సు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.పాతర్లపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి అచ్చయ్య ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మంచినీటి పొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా మిషన్ భగీరద పంచాయతీ కిరణ్మయి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ప్రజలతో నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్ ,పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి ,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం -- డాక్టర్ నరేష్ జాదవ్ గారు



సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి వేడుకలు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ , ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ డీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు తనదైన చెరగని ముద్ర వేశారని, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులతో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ దేశ స్వాతంత్ర్యం కోసం తన పోరాటాన్ని కొనసాగించారని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని, మహిళా విద్య, సాంకేతిక విద్య, ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కృషి చేశారని తెలిపారు.దేశంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

మత సామరస్యం, జాతీయ సమైక్యత, లౌకికవాదం, భిన్నత్వంలో ఏకత్వం వంటి గొప్ప విలువలకు మౌలానా ఆజాద్ గారు ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ నరేష్ జాదవ్ గారు పేర్కొన్నారు.భారతదేశ విద్యా, సాంస్కృతిక రంగాలకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినమైన నవంబర్ 11వ తేదీని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు దేశం అందిస్తున్న గౌరవమని తెలిపారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జీవితం, దేశభక్తి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగ వైస్ ప్రెసిడెంట్ దుర్గం శేఖర్ అదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు ,అదిలాబాద్ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ గారు, రాష్ట్ర ఎస్టీ విభాగ ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు ఆదిలాబాద్ జిల్లా ఫ్రంటల్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ డేరా కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు దేవుతాడే మంగేష్ ఆదిలాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోతి రామ్ , ఆదిలాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ నాహీద్ గారు, కలీం గారు, శ్రీలేఖ ఆదివాసి , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వార్డు ప్రెసిడెంట్లు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నారాయణఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం



నవంబర్ (11) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.నారాయణఖేడ్: తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల (టీ జి ఎం ఆర్ ఎస్/ జె సి) నారాయణఖేడ్ బాయ్స్-1లో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాములు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలను, దేశ విద్యాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని ప్రిన్సిపాల్ జి. రాములు విద్యార్థులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, వారి ప్రతిభను వెలికితీశారు. అలాగే ఎస్ఏ-1 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు), మెమెంటోలు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, పాఠశాల కోఆర్డినేటర్ మొహమ్మద్ జాకీర్, నర్సింగ్ ఆఫీసర్ పద్మ, అస్రా సుల్తానా, రమేష్ రెడ్డి, విఠల్ రెడ్డి, అనంత్ రాజ్, ప్రసాద్, మారూఫ్, మౌలానా, రవీందర్, నవనీత, బుజ్జమ్మ, భారతి, సుధీర్, సాయినాథ్, పీడీ సంతోష్, పీఈటీ అజీజ్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యా విలువలను చాటిచెప్పేలా ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

మానవత్వం చాటుకున్న చింతకాని భవన నిర్మాణ కార్మిక సంఘం (సుతారు మేస్త్రీలు)



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని గ్రామంలో గతవారం క్రితం చెరువు రోడ్డు నందు యాక్సిడెంట్లుగా మృతి చెందిన మేకనబోయిన ఎల్లయ్య గారి కి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 41, 300 రూపాయల నగదును వారి సతీమణి అయిన రాణి గారికి అందించిన చింతకాని భవన నిర్మాణ కార్మిక సంఘం అందరి తరపున అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నీ తెలియపరచడం జరిగింది .

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- రైతులకు పెద్ద జీతగాడిలా పనిచేస్తా.. ప్రజల రుణం అభివృద్ధితో తీర్చుకుంటా
- ఏదుల, అనంతపురం చెరువులకు డీ-5 కాలువ ద్వారా సాగునీరు విడుదల



సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి పనుల ద్వారా వారి రుణం తీర్చుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పెద్ద జీతగాడిలా పనిచేస్తానని పేర్కొన్నారు.

బుధవారం ఏదుల రిజర్వాయర్ నుంచి డీ–5 కాలువ ద్వారా ఏదుల, అనంతపురం గ్రామాల చెరువులకు సాగునీరు విడుదల చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నీటిని విడుదల చేశారు. తన ప్రత్యేక చొరవతో అవసరమైన పనులను సొంత నిధులతో చేపట్టి చెరువులకు నీరు చేరేలా కృషి చేసినట్లు తెలిపారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ఏదుల రిజర్వాయర్ పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ పరిహారాన్ని అందించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏదుల, కొంకలపల్లి, బండరావిపాకుల గ్రామాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు కరువు పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. గతంలో రైతులకు సరైన పరిహారం అందించలేని నాయకులు నేడు పరిహారం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కమిషన్లకు అవకాశం లేకపోవడంతోనే కొందరు నాయకులు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు.

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు.

రైతుల సంక్షేమం, సాగునీటి అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు జానకిరాములు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, సర్పంచ్ పరుశురామ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆదివాసీ సమస్యలను పరిష్కరించాలని వంద మంది ఆదివాసులతో కలిసి జిల్లా అటవీ శాఖ అధికారి గారికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గారు



సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, విద్యుత్, మంచి నీటి, రోడ్డు సదుపాయాలకోసం అనుమతులు ఇవ్వాలి సోయం బాపూరావు

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని వాయిపేట్, సాత్ మోరి, లచ్చం పూర్, కోసుపటేల్ గూడా తదితర ఆదివాసీ గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఉన్నయాని గ్రామాల్లో కనీసం మౌలిక వసతులైన తాగు సాగు నీరు అలాగే విద్యుత్, నెట్వర్క్ లేక సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంతో ఆదివాసులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. సిరికొండ మండలంలోని అనేక గ్రామాల్లో ఇప్పటికి నెట్వర్క్ లేక ఆపద సమయంలో అంబులెన్స్ కు ఫోన్ చెయ్యాలన్న నెట్వర్క్ లేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గ్రామాల్లో మంచినీటి కోసం బోర్లు బావులు తవ్వాలన్న అటవీ శాఖ అధికారులు అడ్డుపడడంతో చెరువు నీరు తాగి అనేక రోగాల భారిన పడి మృత్యువాత పడుతున్నామని ఆదివాసులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ప్రభుత్వం 100 శాతం కొలం గూడల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినప్పటికీ ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడంతో తమకు సొంత ఇంటి కళ నెరవేరడం లేదన్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఉన్న బావుల్లోని మట్టిని సైతం తియ్యనియ్యకుండా అటవీ అధికారులు అడ్డుకోవడం సమంజసం కాదని ఇప్పటికైనా ఆదివాసుల సమస్యలను గుర్తించి తాగు నీరు విద్యుత్ అలాగే నెట్వర్క్ కోసం టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని విన్నవించారు.

స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ షేక్ అతియ అంజుమాన్ జన్మదిన వేడుకలు.



మధిర నవంబర్ 11(సికె న్యూస్)మధిరలో స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షేక్ జానీ కుమార్తె డాక్టర్ షేక్ అతియ అంజుమాన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి,బొగ్గుల శ్రీనివాసరెడ్డి,పల్లపోతుల ప్రసాద రావు,మునగాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబానికి చెందిన షేక్ జానీ తన కుమార్తెను ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ చదివించి డాక్టర్‌గా తీర్చిదిద్దడం ఎంతో అభినందనీయమని,ప్రస్తుతం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న డాక్టర్ ఇతిమా అంజుమాన్ తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు,కష్టాలు పడుతుంటారని,పిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకున్న తర్వాత తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ వారిని ప్రేమగా చూసుకోవడం, వారి కష్టాన్ని గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా చెరుకూరి కృష్ణారావు మొక్కను అందజేయగా, తూములూరి రాజా, కళ్యాణపు పున్నయ్య,షేక్ సుకూర్ కలిసి శాలువాతో డాక్టర్ ఇతిమా అంజుమాన్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జంగా నరసింహారెడ్డి,పల్లపోతుల ప్రసాద రావు,జంగా శ్రీనివాసరెడ్డి,చెరుకూరి కృష్ణారావు, తూములూరి రాజా, వెలివేల శ్రీధర్, కళ్యాణపు పున్నయ్య,చల్ల సత్యనారాయణ, శీలం శ్రీనివాసరెడ్డి,షేక్ సుకూర్, షేక్ జానీ, మేడ గోపీనాథ్, కలర్స్ పాషా,మునగాల తిరుపతిరెడ్డి,శాఖమూడి బ్రహ్మయ్య,మార్తా శ్రీనివాసరావు,మాచర్ల శ్రీనివాసరావు,ఏలూరు దుర్గాప్రసాద్, వై. నాగేశ్వరరావు,కొత్తూరి నరసింహారావు,వాసంశెట్టి జనార్దన్ రావు,వట్టే సైదులు, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు భట్టి విక్రమార్క గారి గురించి మాట్లాడే ముందు మీ స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడండి కమల్‌రాజ్!



పారుపల్లివిజయకుమార్‌బి , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

మధిర నవంబర్ 11(సికె న్యూస్)మధిర పట్టణంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ చేసిన ఆరోపణలపై మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ ఘాటుగా స్పందించారు.

కమల్‌రాజ్ .. మల్లు భట్టి విక్రమార్క ని విమర్శించే ముందు మీరు గతంలో మధిరకు చేసిన అభివృద్ధి ఏమిటో ఆలోచించుకోండి! అని హితవు పలికారు.

జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మధిరకు ఏం చేశారు?లి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మధిరకు ఎన్ని నిధులు తీసుకొచ్చారు? ఎన్ని రహదారులు నిర్మించారు? ఏ గ్రామానికి ఏ అభివృద్ధి పనులు చేశారు? ప్రజలకు లెక్కలు చెప్పండి. విమర్శలు చేయడం కాదు.. ఆధారాలతో మాట్లాడాలి. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే ముందు ఇల్లందులపాడులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి చూడండి!పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన మీరు, పదేళ్ల పాలనలో ఎంతమందికి పూర్తిస్థాయిలో ఇళ్లు అందించారు? ఇల్లందులపాడు వద్ద అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితి ప్రజలకు తెలియదా?మీరు నిజంగా పేదలందరికీ ఇళ్లు ఇచ్చి ఉంటే, నేటికీ ఎంతోమంది నిరుపేదలు అద్దె ఇళ్లలో, గుడిసెల్లో ఎందుకు జీవిస్తున్నారు? దీనికి సమాధానం చెప్పకుండా ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది.దెందుకూరు దళిత మహిళకు అన్యాయం జరిగితే న్యాయం చేస్తాం!దెందుకూరులో ఒంటరి దళిత మహిళకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని ఆరోపిస్తున్నారు. గతంలో వారికీ ఇందిరాగాంధీ హయాంలో ఇంటి స్థలం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇళ్ల కేటాయింపులు జరిగిన విషయాన్ని పరిశీలించాలి. అయినప్పటికీ అర్హులైన వారికి అన్యాయం జరిగి ఉంటే విచారణ జరిపించి న్యాయం చేసే బాధ్యత మాది.

మధిర అభివృద్ధికి ఉపయోగపడే ఔటర్ రింగ్ రోడ్డును కూడా విమర్శిస్తారా?

మధిర పట్టణ భవిష్యత్తు, రవాణా సౌకర్యాలు, పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని ఔటర్ రింగ్ రోడ్డు ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇలాంటి అభివృద్ధి పనులపై నిర్మాణాత్మక సూచనలు చేయాలి తప్ప రాజకీయ విమర్శలు చేయడం సరికాదు.

గేదెల పంపిణీపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోండి!

గతంలో మహిళల నుంచి రూ.1,100 చొప్పున సేకరించి బ్యాంకులో జమ చేసి, వచ్చిన వడ్డీతో కలిపిన మొత్తాన్ని గేదెల పంపిణీకి వినియోగించే విధానం ఉంది. దీనిపై పూర్తి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం తగదు. మీ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతి లాంటిది ఇది కాదు

కాంట్రాక్టర్లకు ప్రజాధనం దోచిపెడుతున్నారని ఆధారాలు చూపించండి!

ఏ అభివృద్ధి పనిలో అవినీతి జరిగింది? ఎంత ప్రజాధనం దుర్వినియోగమైంది? ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టండి. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు.

జవహర్ ఎత్తిపోతల పథకం మధిర, ఎర్రుపాలెం రైతులకు ఒక వరం!

మధిర మండలం వంగవీడు సమీపంలో సుమారు రూ.630.30 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం మధిర, ఎర్రుపాలెం మండలాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. సుమారు 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భరోసా కల్పించడంతో పాటు, భవిష్యత్తులో సుమారు 50 వేల ఎకరాల వరకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. చివరి ఆయకట్టు రైతులకు నీటి సమస్యను పరిష్కరించి, రెండు పంటలు పండించుకునే అవకాశాలను మెరుగుపరిచే ఈ ప్రాజెక్టు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవకు నిదర్శనం.

మహిళల సంక్షేమం, మధిర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం!లి

మహిళల ఆర్థిక స్వావలంబన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మధిరలో రహదారులు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయి.

మరి పదేళ్లు అధికారంలో ఉండి మధిరకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి. మల్లు భట్టి విక్రమార్కలి మధిర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుంటే, దానిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని పారుపల్లి విజయకుమార్‌లి అన్నారు.

విమర్శలకు సమాధానం అభివృద్ధితోనే చెబుతాం. మధిర అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

మీకు సమయం ఉంటే ఒకసారి మా వెంట రండి జరుగుతున్న అభివృద్ధి పనులు ఏంటో మీకు కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తాంలి అన్నారు ఈ సమావేశంలో కర్నాటి రామారావు – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, పులిబండ్ల చిట్టిబాబు – జిల్లా సెక్రెటరీ, సూరం శెట్టి కిషోర్ – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తూమాటి నవీన్ రెడ్డి – నియోజకవర్గం అధ్యక్షుడు, పగిడిపల్లి శ్రీనివాసరావు – దెందుకూరు సర్పంచ్, బిట్రా ఉద్దండయ్య, షేక్ జాకీర్ హుస్సేన్, గంగరాజు, షేక్ గౌసుద్దీన్, కమలాకర్, వెంపటి రమేష్ బాబు మొదలగువారు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



మధిర నవంబర్ 11(సికె న్యూస్)మధిరభారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, అధ్యాపకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి దోహదపడే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన గొప్ప దార్శనికుడని అన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించాలనే ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్య, ఉన్నత విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని నిరంతర అభ్యాసం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ వి. నాగరాజు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో శ్రీనిధి విద్యార్థినికి సిల్వర్ మెడల్



మధిర నవంబర్ 11(సికె న్యూస్)ఖమ్మంస్థాఈనిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మధిర మండల జట్టు ద్వితీయ స్థానం సాధించి ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ జట్టులో శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థిని టి. రితిజ్ఞ ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల స్కూల్ అసెంబ్లీలో విద్యార్థినికి లభించిన సిల్వర్ మెడల్‌ను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. చందు చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ బి. అంజన్ బాబు,ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, పీడీ ప్రవీణ్ కుమార్, పీఈటీ శివ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

, చింతకాని గ్రామం లో ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలో చిశ్రీ పద్మ మంద కృష్ణ మాదిగ అన్న ఆదేశానుసారం... ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్ఎఫ్ నాయకుల సమన్వయంతో...

రాష్ట్రంలో,ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో, ప్రతి మాదిగ గ్రామాల్లో...మరియు ప్రతి విద్యా సంస్థల్లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఖీ) కమిటీ ల నియమాలు ఏర్పాటు చెయ్యాలి అని నిర్ణయించడం జరిగింది...ఈ క్రమంలో భాగంగా చింతకాని మండల, చింతకాని గ్రామం లోని మాదిగ విద్యార్థుల సమక్షంలో... మీఖీ కమిటీ ఎన్నిక ప్రక్రియ జరిగింది.అధ్యక్షతన. ఉసికల సాయి, జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర మాదిగ మరియు చిర్ర ఉపేందర్ రావు మాదిగ మండల మాజీ మాట్లాడుతూ...

భవిష్యత్తు రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల సమస్యలకు మీఖీ పోరాడాలని పీడిత కులాల గొంతుకగా ...మీఖీ మారాలని ,అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలబడాలని అవసరమైతే మంద కృష్ణ మాదిగ లా ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా ఈ కార్యక్రమంలో వీఛ్రా చింతకాని మండల అధ్యక్షుడు నారపోగు నాగేంద్రబాబు మాదిగ మరియు మండల వీఛ్రా మాజీ ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ కుమార్ మాదిగ,మీఛ్రా జొన్నలగడ్డ పుల్లారావు మాదిగ మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మీఖీ గ్రామ కమిటీలో భాగంగా ... అధ్యక్షుడిగా నారపోగు సుమంత్, అధికార ప్రతినిధి ఉసికల రాకేష్ , ప్రధాన కార్యదర్శి ఉసికల జస్వంత్, ప్రచార కార్యదర్శి పెదపాక చరణ్, ఉపాధ్యక్షులు గద్దల చరణ్, కమిటీ సభ్యులుగా కోట అనిల్, ఉసికల రాజేష్, పెద్ద పోగు రవి, మిట్టపల్లి రోహిత్, పెద్ద పోగు శ్రీనాథ్ , ఎన్నుకోవడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు.



అక్షర శిఖరం.. ఆశయ శోధకం.. శ్రీ ఈది అనిల్ కుమార్ నెహ్రూ కి జన్మదిన శుభాభినందనలు!



మధిర నవంబర్ 11(సికె న్యూస్)విద్యా జగత్తులో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, సంస్కారవంతమైన జ్ఞానాన్ని అందిస్తున్న శ్రీనిధి విద్యాసంస్థల అధినేత, మన ప్రియతమ కాంగ్రెస్ నాయకులు శ్రీ ఈది అనిల్ కుమార్ నెహ్రూ కి కాంగ్రెస్ కుటుంబం" తరఫున హృదయపూర్వక ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు!లి
ఈ శుభదినాన మధిరలోని వారి స్వగృహంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, కరివేదా సుధాకర్ ఆధ్వర్యంలోలి వైభవంగా వేడుకలు నిర్వహించి, వారి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, ఆనందోత్సాహాలకై భగవంతుని ప్రార్థిస్తూ హృదయపూర్వకంగా జన్మదిన ఆలింగన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఆత్మీయ మిత్రుల మాటల్లో.సగటు మానవ జీవితంలో గడించిన కీర్తిప్రతిష్ఠల కంటే, సమాజంలో ఎంతమంది జీవితాల్లో వెలుగులు నింపామన్నదే అసలైన మానవత్వానికి నిర్వచనంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, తరతరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శ్రీ అనిల్ కుమార్ మహోన్నత ఆలోచనా తీరు, సేవా నిరతి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయంగా నిలవాలని కొనియాడుతూ మీ ప్రతి అడుగు సఫలీకృతం కావాలని, మీ నాయకత్వంలో మరిన్ని వెలుగులు వికసించాలని మనసారా కోరుకుంటున్నాం!
?ఈ ఆత్మీయ సంబరాల్లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, కరివేద సుధాకర్, రంగా శ్రీనివాస్, టీవీ రెడ్డి, తన్నీరు రామకృష్ణ, కోట దేవిడ్, జిల్లేపల్లి బాబురావు, గద్దల నాని, గద్దల రాజా, కొంగర రవి, కనకపూడి రాము, జాకీర్ విజయవంతం చేయడం జరిగింది.

పొద్దుటూరు గ్రామంలో నూతన వీధిలైట్లు ఏర్పాటు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం ప్రోద్దుటూరు గ్రామంలో వీధులలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న పాత విద్యుత్ బల్బులను తీసివేసి వాటి స్థానంలో కొత్త విద్యుత్ బల్బులను వేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది దీంతో గ్రామం విద్యుత్ వెలుగులతో కళకళలాడుతూ ఉంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య గారు ఉప సర్పంచ్ శ్రీమతి .చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత గౌడ సంఘం నాయకులు.

- సత్తయ్య గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి -- మిద్దెల మల్లేష్ గౌడ్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు, నవంబర్ 11యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం రామన్నపేట కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్‌ను అఖిల భారత గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం అఖిల భారత గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, దంతూరి సత్తయ్య గౌడ్ భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదిగి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తన ప్రతిభ, సేవా దృక్పథంతో గౌడ కులానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరుకుంటూ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం మహిళా విభాగం జాతీయ కార్యదర్శి చింతలూరి దీపాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయనంపల్లి శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండాల దశరథ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి రాములు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మీడియా విభాగం కో-కన్వీనర్ సూరగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొని దంతూరి సత్తయ్య గౌడ్‌ను అభినందించారు.

పశు పోషకాలకు శుభవార్త కో ఆపరేటివ్ బ్యాంక్ ద్వారా పశువుల దాన అందుబాటులోకి

- మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్
- సొసైటీని సందర్శించిన ఇతర సొసైటీల చైర్మన్లు, అధికారులు
- అందుబాటు ధరలో పశువుల దాణా సరఫరాతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ సీ కే న్యూస్ ప్రతినిధి నవంబర్ 11 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందుబాటునాణ్యమైన,పశువులకు దాణాను అందిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ తెలిపారు. బుధవారం నందిగామ పిఏసిఎస్ చైర్మన్ చంద్రపాల్ రెడ్డి, మంచాల్ పిఏసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎస్ఈఓ ఎక్స్‌పర్ట్ సుప్రియ, రంగారెడ్డి జిల్లా ఎస్ఈఓ సైదులుతో పాటు వనపర్తి, మంచాల్, పానగల్, కొటకద్ర సొసైటీలకు చెందిన సహకార సంఘాల సీఈఓలు మేకగూడ పిఏసిఎస్ కేంద్రాన్ని సందర్శించారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే అతి తక్కువ ధరకే నాణ్యమైన దాణాను రైతులకు ఎలా పంపిణీ చేస్తున్నారు, దాని స్టాక్ నిర్వహణ విధానం ఏమిటనే వివరాలను చైర్మన్ అంబటి ప్రభాకర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పశుపోషణను నమ్ముకున్న రైతులకు నిరంతరం అండగా నిలవడమే మేకగూడ పిఏసిఎస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న దాణా ధరల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే అందుబాటు ధరలో నాణ్యమైన పశువుల దాణాను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.?మా సొసైటీ అందిస్తున్న సేవలను మరియు దాణా పంపిణీ నిర్వహణ తీరును పరిశీలించడానికి ఇతర జిల్లాల అధికారులు, చైర్మన్లు ఇక్కడికి రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. రైతులు బహిరంగ మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి మోసపోవాల్సిన అవసరం లేకుండా, సొసైటీలోనే తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని... ఈ అవకాశాన్ని స్థానిక రైతులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.అలాగే మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను అన్ని సొసైటీలకు ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ విఘ్నేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ లు, సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

షాద్ నగర్‌లో వైభవంగా 'ఖఖీజ' ప్రారంభోత్సవం..



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 11 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ సి (ఖఖీజ) ఫ్రాంచైజ్ ప్రారంభోత్సవానికి,ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవంలో,పాల్గొన్నారు.అనంతరం నిర్వాహకులు ముడవత్,రవిందర్,కి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీనవీన్,రెడ్డి,మాట్లాడతూషాద్ నగర్ పట్టణం నానాటికీ శరవేగంగా,అభివృద్ధి,చెందుతోందని,ఇలాంటి అంతర్జాతీయ స్థాయి బ్రాండ్లు ఇక్కడకు రావడం పట్టణ విస్తరణకు మరియు ఎదుగుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. కేఫ్ సి వంటి ప్రముఖ సంస్థల ఏర్పాటు వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.స్థానిక,వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహార సేవలను అందిస్తూ ఈ ఫ్రాంచైజ్ మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,యుగంధర్, ఈశ్వర్ రాజు,పాలమకుల చేన్నయ్య,చిన్న యాదగిరి, కంటెస్టెడ్ కౌన్సిలర్ సలీం,సర్పంచులు స్వప్న భూపాల్ రెడ్డి,గబ్రు చౌహన్, మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యారాం శేఖర్ రెడ్డి,యువ నాయకులు దినేష్ సాగర్,అల్లాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం గ్రామ లో సమైక్య భవనానికి ఘనంగా శంకుస్థాపన



శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నవంబర్ 11: మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం నిర్మించనున్న గ్రామ సమైక్య (వి.ఓ) భవనానికి ఘనంగా శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు . ప్రత్యేక పూజలు నిర్వహించి భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి, మాజీ సర్పంచ్ ఆలస్యం బసవయ్య హాజరై శంకుస్థాపన కార్యక్రమములో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేకంగా సొంత భవనం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, ఇతర సమాఖ్య కార్యకలాపాలను ఒకే వేదికపై నిర్వహించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి సాధించేందుకు ఇటువంటి సదుపాయాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , సీపీఐ మండల నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచి వార్డ్ నెంబర్స్ మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రాసాల మోహన్ రావు మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీనివాసరావు సిపిఐ గ్రామ కార్యదర్శి బద్దల నరసింహారావు కాంగ్రెస్ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు మహిళలు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

భూ వివాదంలో అక్రమంగా ప్రవేశించి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

భూమిలో అక్రమంగా టెంట్, కుర్చీలు ఏర్పాటు చేసి అక్రమణకు యత్నం

ప్రశ్నించిన భూ యజమానులను బెదిరించిన నిందితుడు

మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

మావల ఇన్స్పెక్టర్ బి డి ప్రేమ్ కుమార్.

సికె.న్యూస్. అదిలాబాద్:ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీ పరిధిలో సర్వే నంబర్లు 68/44/1, 68/44లో ఉన్న సుమారు 5 ఎకరాల భూమికి సంబంధించి అక్రమంగా ప్రవేశించి ఆక్రమణకు ప్రయత్నిస్తూ, భూ యజమానులను బెదిరించిన వ్యక్తిపై మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఫిర్యాదుదారుడు అస్లాం బిన్ అలీ మరియు ఇతరులు 2009 నుంచి సదరు భూమిపై హక్కులు కలిగి, ప్రశాంతంగా స్వాధీనంలో ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే 10.10.2026న అల్లూరి భూమన్న అనే వ్యక్తి మరికొందరితో కలిసి సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశించి టెంట్, కుర్చీలు ఏర్పాటు చేసి తన పేరుతో బోర్డు పెట్టి భూమిపై హక్కులు ఉన్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. ఈ చర్యలను ప్రశ్నించిన భూ యజమానులను బెదిరించడంతో పాటు, వారు ఏర్పాటు చేసిన అభ్యంతర బోర్డును తొలగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరిగి అక్రమంగా భూమిని ఆక్రమించుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదుపై మావల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 763/2026, సెక్షన్లు 329(3), 324(4), 351(2) తీ/ఇ 3(5) దీఓ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

నిందితుడి పేరు: అల్లూరి భూమన్న

భూ వివాదాలకు సంబంధించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ఉండాలని పోలీసులు సూచించారు.

వెంకటాపురం పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :వెంకటాపురం పాగుంట లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,డ టి జీ ఎస్ జి డి సి ఎఫ్ ఎల్ ఛైర్పర్సన్ సరిత తిరుపతయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గద్వాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు సర్పంచ్ లు మండల అధ్యక్షులు గ్రామ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పొద్దుటూరు గ్రామంలో మండల దీక్ష అయ్యప్ప స్వామిలు కు అన్నప్రసాద వితరణ.

అన్న ప్రసాద దాత. నల్లమోతురాంబాబు సునీత.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మండల దీక్ష తీసుకున్న స్వాములకు అన్నప్రసాద దాత నల్లమోతు రాంబాబు సునీత పుణ్య దంపతులు చేస్తున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన అన్నప్రసాద వితరణ దాతలకు
ప్రొద్దుటూరు గ్రామంలోని శ్రీ అయ్యప్పస్వామి మందిరం నందు ఘనంగా సన్మాన కార్యక్రమం చేయబడినది ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారుద

శతాధిక వృద్ధుడు మృతి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని రామకృష్ణా పురం గ్రామం లో షుమారు 105 సంపత్సరాల శతాధిక వృద్దుడు మెట్రో ఉదయం రిపోర్టర్ గంటల తిరుపతి చారి తండ్రి గంటల రాజయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి చింతకాని మీడియా తరుపున చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి, కార్యదర్శి గుడిది పిచ్చయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ అంబటిశాంతయ్య,తిర్లాపురం సర్పంచ్ చాఫలమడుగువీరబాబు సీనియర్ జర్నలిస్టు గండారపు రామారావు,
గద్దం విజయ్,శెట్టి సురేష్, వేల్పుల కోటి, తదితరులు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

దోమల నివారణకు ఫాగింగ్ బి సర్పంచ్ పర్చ రామచంద్రరావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు ప్రతి వీధిలోని దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు..
దోమల బెడద నివారించడం లక్ష్యమని సర్పంచ్ పర్చ రామచంద్రరావు తెలిపారు. దోమల ద్వారా వాటిని వ్యాపించే వ్యాధుల నియంత్రణలో భాగంగా పరిసరాలను పరిశు భ్రం ఉంచుకోవాలని ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..

రైతులకు కేంద్రం భారీ ఊరట

న్యూఢిల్లీ: రైతులు, చిన్న వ్యాపారవేత్తలకు ప్రయోజనం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రబీ 2026-27 సీజన్‌లో రైతులకు ఎరువులపై సబ్సిడీ అందించేందుకు రూ.62,370 కోట్లు కేటాయించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ పరిణామాలతో ఎరువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతులపై అదనపు భారం పడకుండా ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా 50 కిలోల డీఏపీ బస్తా ధరను గతంలో మాదిరిగానే రూ.1,350గా కొనసాగించనున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో వ్యవసాయం, సూక్ష్మ పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలు, మౌలిక సదుపాయాలకు సంబంధించి పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయాల వివరాలను వెల్లడించారు.



ఎరువుల సబ్సిడీకి రూ.62,370 కోట్లు

రబీ 2026-27 సీజన్‌కు సంబంధించి ఫాస్ఫేటిక్, పొటాషిక్ ఎరువులపై రూ.62,370 కోట్ల సబ్సిడీ అందించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు పెరిగాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు అందుబాటు ధరల్లో లభించేలా సబ్సిడీ కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డీఏపీతో పాటు ఇతర ఫాస్ఫేటిక్, పొటాషిక్ ఎరువులపై పోషకాల ఆధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) విధానం ప్రకారం రాయితీలు అందించనున్నారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా దేశీయ రైతులపై ఆ ప్రభావం పరిమితంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా డీఏపీ 50 కిలోల బస్తా ధర రూ.1,350గానే కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేసింది.

ముద్రా రుణాలకు మరో ఐదేళ్ల గడువు

సూక్ష్మ పరిశ్రమలకు ఆర్థిక భరోసా కల్పించే క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ఫర్ మైక్రో యూనిట్స్ (సీజీఎఫ్ఎంయూ) పథకాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం 2031 మార్చి వరకు కొనసాగనుంది. ప్రధానమంత్రి ముద్రా యోజన కింద బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అందించే రుణాలకు క్రెడిట్ గ్యారెంటీ రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. రుణగ్రహీతలు తిరిగి చెల్లించలేని పరిస్థితుల్లో రుణ సంస్థలకు కలిగే నష్టభారాన్ని తగ్గించేందుకు ఈ గ్యారెంటీ ఉపయోగపడుతుంది.

2016లో ముద్రా యోజన ప్రారంభమైనప్పటి నుంచి 2026 సెప్టెంబర్ వరకు 60.36 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.43.34 లక్షల కోట్లుగా ఉంది. ఈ పథకం కొనసాగింపునకు రూ.5,000 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదించింది. తద్వారా రానున్న కాలంలో రూ.12.6 లక్షల కోట్ల విలువైన ముద్రా రుణాలకు మద్దతు లభించనుంది.

స్టాండప్ ఇండియాకు మరో ఐదేళ్లు

మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే స్టాండప్ ఇండియా పథకాన్ని కూడా మరో ఐదేళ్లపాటు పొడిగించారు. 2031 మార్చి 31 వరకు ఈ పథకం అమల్లో ఉండనుంది. ఈ పథకం ద్వారా రానున్న ఐదేళ్లలో అదనంగా 2.5 లక్షల మంది పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. 2016 ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 2.75 లక్షల మందికి పైగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి రుణాలు అందాయి. కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ సంస్థలను ఏర్పాటు చేయాలనుకునే వారికి రూ.10 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రుణాలు అందిస్తారు. తయారీ, సేవలు, వాణిజ్యం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో వ్యాపారాలు ప్రారంభించేందుకు ఈ రుణాలు ఉపయోగపడతాయి. ప్రతి షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు శాఖ కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ వ్యాపారవేత్తకు, ఒక మహిళా వ్యాపారవేత్తకు రుణం అందించాలన్నది ఈ పథకం లక్ష్యం. ఈ రుణాలకు గరిష్ఠంగా 18 నెలల మారటోరియం సదుపాయం ఉంటుంది. రుణాన్ని ఏడేళ్లలోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రుణ మొత్తంలో 85 శాతం వరకు క్రెడిట్ గ్యారెంటీ సదుపాయం కల్పిస్తారు.

యుగే యుగీన్ మ్యూజియానికి రూ.3,230 కోట్లు


దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపదను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే లక్ష్యంతో యుగే యుగీన్ మ్యూజియం అభివృద్ధికి రూ.3,230 కోట్లు కేటాయించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని చారిత్రక నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్ భవనాలను మ్యూజియం ప్రాంగణంగా అభివృద్ధి చేయనున్నారు. దేశ చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలు, కళలు, సంస్కృతి, వారసత్వ సంపదను ఒకే చోట ప్రదర్శించేలా ఈ ప్రాజెక్టును రూపొందించనున్నారు.

నోయిడా మెట్రోకు రూ.2,390 కోట్లు

ఉత్తరప్రదేశ్‌లో మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. నోయిడా సెక్టార్-51 నుంచి గ్రేటర్ నోయిడాలోని సెక్టార్-4 వరకు మెట్రో మార్గాన్ని నిర్మించేందుకు రూ.2,390 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మార్గం అందుబాటులోకి వస్తే నోయిడా, గ్రేటర్ నోయిడా మధ్య ప్రయాణించే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం చేకూరనుంది. రైతులకు ఎరువుల ధరల భారం తగ్గించడం, చిన్న వ్యాపారాలకు రుణ భరోసా కల్పించడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, పట్టణ రవాణా సదుపాయాలను విస్తరించడం వంటి పలు అంశాలకు కేంద్ర కేబినెట్ నిర్ణయాల్లో ప్రాధాన్యం లభించింది.

విదేశీయులకు వీసా విధానంలో భారీ మార్పులు

న్యూఢిల్లీ: భారత్‌ను సందర్శించాలనుకునే విదేశీ పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక వెసులుబాటు కల్పించింది. దేశ వీసా విధానంలో సమూల మార్పులు చేస్తూ వీసా కేటగిరీల సంఖ్యను తగ్గించింది. ఇప్పటివరకు ఉన్న 13 ప్రధాన వీసా విభాగాలను 9కి, 49 ఉప విభాగాలను 23కి కుదించింది. అంతేకాకుండా వీసా దరఖాస్తు ఫారాల్లోనూ భారీగా మార్పులు చేసింది. దరఖాస్తుదారులు వివరాలు నమోదు చేసే ఫీల్డ్స్ సంఖ్యను 65 నుంచి 70 శాతం వరకు తగ్గించినట్లు అధికారులు బుధవారం వెల్లడించారు.



9 ప్రధాన వీసా కేటగిరీలు ఇవే

కొత్త విధానంలో వీసాలను ప్రయాణ ఉద్దేశాలకు అనుగుణంగా తొమ్మిది ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు.

1. బిజినెస్ వీసా -- వ్యాపార కార్యకలాపాలు, పెట్టుబడులు.
2. డిప్లొమాటిక్ వీసా -- దౌత్య సంబంధిత పర్యటనలు.
3. వర్క్ వీసా -- ఉద్యోగ, ఉపాధి అవసరాలు.
4. జర్నలిస్ట్ వీసా -- పాత్రికేయ కార్యకలాపాలు.
5. మెడికల్ వీసా -- వైద్య చికిత్స.
6. అఫీషియల్ వీసా -- అధికారిక పర్యటనలు.
7. స్టూడెంట్ వీసా -- విద్య, పరిశోధన.
8. విజిటర్ వీసా -- పర్యాటకం, ఇతర స్వల్పకాలిక సందర్శనలు.
9. మిసిలేనియస్ వీసా -- ఇతర ప్రత్యేక అవసరాలు.

టూరిస్ట్ వీసా స్థానంలో విజిటర్ వీసా

కొత్త విధానంలో టూరిస్ట్ వీసా పేరును విజిటర్ వీసాగా మార్చారు. దీన్ని ఎ-1, ఎ-2 అనే రెండు ఉప విభాగాలుగా విభజించారు. ఎ-1 వీసా ద్వారా పర్యాటకంతో పాటు వ్యాపార సమావేశాలు, వైద్య సంప్రదింపులు, వెల్‌నెస్ కార్యక్రమాలు, స్వల్పకాలిక కోర్సులకు వెళ్లవచ్చు. ఇది 30 రోజుల కాలపరిమితితో మల్టిపుల్ ఎంట్రీ సదుపాయంతో ఉంటుంది.

ఎ-2 వీసా దీర్ఘకాలిక సందర్శనల కోసం ఉద్దేశించారు. నిబంధనల ప్రకారం ఒకటి, ఐదు లేదా పదేళ్ల కాలపరిమితితో ఈ వీసా జారీ చేస్తారు. పర్వతారోహణకు సంబంధించిన సందర్శనలకూ ఇందులో అవకాశం కల్పించారు.

వైద్య, విద్యార్థి వీసాల్లోనూ మార్పులు

వైద్య చికిత్స కోసం వచ్చే విదేశీయులకు వీసా విధానాన్ని మరింత స్పష్టంగా రూపొందించారు. సాధారణ వైద్య చికిత్సలకు వీ-1, ఆయుష్ వైద్య విధానాల చికిత్సకు వీ-3 వీసాలను కేటాయించారు. రోగులతో పాటు వచ్చే సహాయకుల కోసం వీ-2, వీ-4 వీసా విభాగాలను ఏర్పాటు చేశారు. ఈ వీసాలకు సాధారణంగా ఏడాది కాలపరిమితితో మల్టిపుల్ ఎంట్రీ సదుపాయం ఉంటుంది.

విద్యార్థి వీసాలను ఞా-1, ఞా-2గా విభజించారు. పాఠశాల విద్య నుంచి డిగ్రీ, పీజీ చదువుల వరకు ఞా-1 వర్తిస్తుంది. పీహెచ్‌డీ, పరిశోధకులు, విజిటింగ్ ఫ్యాకల్టీ, ఇంటర్న్‌షిప్‌లు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లకు ఞా-2 వర్తిస్తుంది.

బిజినెస్ వీసాలకూ ప్రత్యేక విభజన

వ్యాపార అవసరాల కోసం భారత్‌కు వచ్చే విదేశీయులకు దీ-1, దీ-2 విభాగాలను రూపొందించారు. దీర్ఘకాలిక వ్యాపార కార్యకలాపాలు, పరిశ్రమల స్థాపన వంటి అవసరాలకు దీ-1 వీసా ఉపయోగపడుతుంది. స్వల్పకాలిక ఒప్పందాలు, సమావేశాలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, సినిమా నిర్మాణం వంటి కార్యకలాపాలకు దీ-2 వీసా వర్తిస్తుంది.

భారతీయ కంపెనీలకు అవసరమైన విదేశీ సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లు, ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది సేవలను వినియోగించుకునేందుకు కూడా ప్రత్యేక వెసులుబాటు కల్పించారు.

ఏడాది చివరి నుంచి కొత్త విధానం అమలు

వీసా విధానంలో చేసిన మార్పులను అమలు చేసేందుకు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన ఐటీ వ్యవస్థలను ఆధునీకరిస్తోంది. 2026 ఏడాది చివరి నాటికి కొత్త విధానం ప్రకారం వీసాల జారీ ప్రక్రియ ప్రారంభం కానుందని కేంద్రం వెల్లడించింది. ఈ మార్పులతో విదేశీ పర్యాటకులు, వైద్య సేవల కోసం వచ్చే వారు, విద్యార్థులు, పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలకు దరఖాస్తు ప్రక్రియ మరింత సులభతరం కానుంది.

అయోధ్యలో అద్భుత రామ్ దర్బార్

అయోధ్య: రామనామ స్మరణతో మారుమోగుతున్న అయోధ్యలో మరో అద్భుత కళాఖండం ఆవిష్కృతమైంది. 2026 దీపోత్సవ వేడుకల్లో భాగంగా సరయూ నదీ తీరంలో నిర్మించిన భారీ రామ్ దర్బార్ సైకత శిల్పం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏకంగా 220 టన్నుల ఇసుకతో 58 అడుగుల పొడవు, 20 అడుగుల ఎత్తులో రూపొందించిన ఈ అద్భుత కళాకృతికి 'బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' అధికారిక గుర్తింపు లభించింది. అంతర్జాతీయ సైకత శిల్పి మధురేంద్ర కుమార్ తన బృందంతో కలిసి ఈ అరుదైన శిల్పాన్ని రూపొందించారు.



220 టన్నుల ఇసుకతో అద్భుత సృష్టి

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అయోధ్యలోని రామ్ కథా పార్క్‌లో ఈ భారీ శిల్పాన్ని నిర్మించారు. సరయూ నది నుంచి సేకరించిన 220 టన్నుల ఇసుకను ఇందుకోసం వినియోగించారు. రామమందిర నమూనాతో పాటు రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడితో కూడిన రామ్ దర్బార్‌ను అత్యంత నైపుణ్యంతో తీర్చిదిద్దారు. ప్రపంచ శాంతి, మానవత్వం, సోదరభావం సందేశాలను ప్రతిబింబించేలా ఈ కళాఖండాన్ని రూపొందించారు.

ఏడు రోజులపాటు నిర్విరామంగా నిర్మాణం

అక్టోబర్ 30న ప్రారంభమైన శిల్ప నిర్మాణ పనులు నవంబర్ 7 వరకు ఏడు రోజులపాటు కొనసాగాయి. భారీ పరిమాణంలో ఇసుకను ఉపయోగించి సున్నితమైన ఆకృతులను చెక్కడం కళాకారులకు పెద్ద సవాలుగా మారింది. అయినప్పటికీ మధురేంద్ర కుమార్ బృందం పట్టుదలతో పనులను పూర్తి చేసింది. రామ్ దర్బార్ ఇతివృత్తంతో తాను రూపొందించిన తొలి భారీ సైకత శిల్పం ఇదేనని మధురేంద్ర కుమార్ వెల్లడించారు. ఈ స్థాయిలో పొడవైన రామ్ దర్బార్ శిల్పాన్ని ఇసుకతో నిర్మించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో గుర్తింపు

ఈ భారీ కళాఖండానికి సంబంధించిన వివరాలను అక్టోబర్ 30న బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలకు సమర్పించారు. నవంబర్ 7న బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి అధికారిక ఆమోదం లభించింది. ×బీణ/2026/001810 రికార్డు నంబరుతో గుర్తింపు నమోదు చేసి డిజిటల్ సర్టిఫికెట్ జారీ చేశారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు ప్రక్రియ మాత్రం ఇంకా కొనసాగుతోంది.

ప్రముఖుల ప్రశంసలు

దీపోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ భారీ శిల్పాన్ని సందర్శించారు. కళాకారుల నైపుణ్యాన్ని పరిశీలించి అభినందించారు. ఈ చారిత్రక కళాఖండాన్ని అయోధ్య ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రశంసించారు. ఉపరాష్ట్రపతి సైతం శిల్పకళా నైపుణ్యాన్ని కొనియాడారు.

12కు పైగా ప్రపంచ రికార్డుల సృష్టికర్త

బిహార్‌లోని తూర్పు చంపారన్‌కు చెందిన మధురేంద్ర కుమార్ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సైకత శిల్పి. ఇప్పటివరకు 25కు పైగా దేశాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 12కు పైగా ప్రపంచ రికార్డులు సాధించారు. ఇసుకతో పాటు బొగ్గు బూడిద, ఆకులు, పండ్లు, కూరగాయలు, పునర్వినియోగ వస్తువులతో వేలాది కళాఖండాలను రూపొందించారు. అమెరికా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఇసుక కళలో గౌరవ డాక్టరేట్ కూడా అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, వ్యసన విముక్తి, ప్రపంచ శాంతి వంటి అంశాలను తన కళాఖండాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఆయన ప్రత్యేకత.

30 లక్షలకు పైగా దీపాలతో అయోధ్య వెలుగులు

మరోవైపు 2026 దీపోత్సవ వేడుకలు అయోధ్యలో అంగరంగ వైభవంగా జరిగాయి. సరయూ నదీ తీరంలోని 56 ఘాట్లలో 30 లక్షలకు పైగా మట్టి ప్రమిదలను వెలిగించి దీపాల కాంతులతో నగరాన్ని అలంకరించారు. పదో దీపోత్సవ వేడుకలు భక్తి, ఆధ్యాత్మిక శోభ మధ్య ఘనంగా నిర్వహించారు. రామమందిర నిర్మాణం అనంతరం అయోధ్యకు పెరుగుతున్న అంతర్జాతీయ గుర్తింపులో ఇలాంటి కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సంప్రదాయం, కళానైపుణ్యం, ఆధ్యాత్మికత కలగలిసిన ఈ భారీ రామ్ దర్బార్ శిల్పం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ నగరాల హవా..

విశాఖకు అగ్రతాంబూలం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' వార్షిక సర్వేలో ఆంధ్రప్రదేశ్ నగరాలు ఘన విజయం సాధించాయి. దేశవ్యాప్త స్వచ్ఛతా ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు నగరాలు జాతీయ స్థాయిలో పురస్కారాలను కైవసం చేసుకున్నాయి. ఓవరాల్ విభాగంలో విజయవాడ దేశంలోనే మూడో అత్యంత స్వచ్ఛమైన నగరంగా నిలిచింది. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులను అందజేశారు. వివిధ జనాభా వర్గాల వారీగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లోనూ ఏపీ నగరాలు ముందంజలో నిలిచాయి. 10 లక్షలకు పైగా జనాభా కలిగిన నగరాల విభాగంలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ఈ విభాగంలో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రెండో స్థానంలో, ఉత్తరప్రదేశ్‌లోని లక్నో మూడో స్థానంలో నిలిచాయి. అలాగే 3 లక్షల నుంచి 10 లక్షల లోపు జనాభా ఉన్న నగరాల కేటగిరీలో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ కేటగిరీలో ఉజ్జయిని మొదటి స్థానం, చండీగఢ్ రెండో స్థానం సాధించాయి. ఓవరాల్ ర్యాంకింగ్స్ పరిశీలిస్తే.. మహారాష్ట్రకు చెందిన నవీ ముంబై దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా మొదటి స్థానాన్ని దక్కించుకుంది. గుజరాత్‌కు చెందిన సూరత్ రెండో స్థానంలో నిలవగా, విజయవాడ మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. గత ఎనిమిదేళ్లుగా స్వచ్ఛ నగరాల ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చిన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ నగరం ఈసారి టాప్ స్థానాల్లో చోటు దక్కించుకోలేకపోవడం గమనార్హం. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 10వ ఎడిషన్ (సూపర్ స్వచ్ఛ లీగ్)లో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 4,751 నగరాల్లో ఈ సర్వే చేపట్టారు. గత ఏడాది సూపర్ స్వచ్ఛ లీగ్‌లో ఇండోర్ మొదటి స్థానంలో, సూరత్ రెండో స్థానంలో, నవీ ముంబై మూడో స్థానంలో నిలిచాయి. ఇతర విభాగాల ఫలితాలు చూస్తే.. రివర్‌ఫ్రంట్ నగరాల విభాగంలో మధ్యప్రదేశ్‌కు చెందిన రేవా మొదటి స్థానంలో, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బిలాస్‌పూర్ రెండో స్థానంలో, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారణాసి మూడో స్థానంలో నిలిచాయి. తీరప్రాంత పట్టణాల కేటగిరీలో ఒడిశాకు చెందిన పూరీ అగ్రస్థానంలో నిలవగా, కేరళకు చెందిన అలప్పుళ రెండో స్థానం, మహారాష్ట్రకు చెందిన రత్నగిరి మూడో స్థానం పొందాయి. హిమాలయ ప్రాంత నగరాల విభాగంలో ఉత్తరాఖండ్‌కు చెందిన రుద్రపూర్ ప్రథమ స్థానాన్ని, జమ్ము ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. దేశవ్యాప్త పోటీలో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలు అగ్రశ్రేణిలో నిలిచి రాష్ట్ర ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో మరింత పెంచాయి.

మేధో సంపత్తి వివాదాలకు

ఆ హైకోర్టే శరణ్యం అనుకోవడం భ్రమ..

తమకు అనుకూలమైన న్యాయస్థానాలను ఎంచుకుంటూ పిటిషన్లు దాఖలు చేసే 'ఫోరమ్ షాపింగ్' (లేదా లిటిగేషన్ టూరిజం) ధోరణిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సాంకేతిక పరిధి ఉందన్న ఏకైక కారణంతో సుదూర ప్రాంతాల్లోని హైకోర్టులను ఆశ్రయించడం సరైంది కాదని స్పష్టం చేసింది. మేధో సంపత్తి హక్కుల (ఐపీ) వివాదానికి సంబంధించి ఢిల్లీ హైకోర్టులో నడుస్తున్న ఒక వాణిజ్య దావాను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి బెంగళూరు రూరల్ జిల్లా నెలమంగళకు చెందిన 'మెసర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఆగ్రో ఫుడ్స్', ఇతర సంస్థలు వాది (ప్లైంటిఫ్) పక్షంగా ఢిల్లీ హైకోర్టులో వాణిజ్య దావా శిజూ(జూవీవీ) 625/20268 వేశాయి. చెన్నైకి చెందిన 'సాయి మహాలక్ష్మి ట్రేడర్స్' సహా మరికొందరు ప్రతివాదులుగా ఉన్నారు. అయితే, ఇరు పక్షాలు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడుకు చెందినవే అయినప్పుడు కేసును ఢిల్లీలో ఎందుకు దాఖలు చేశారో తమకు అర్థం కావడం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. కేసును చెన్నైకి బదిలీ చేయాలంటూ ప్రతివాదులు దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. వివిధ కోర్టులకు ప్రాదేశిక అధికార పరిధి ఉన్నంత మాత్రాన, పిటిషనర్లు తమకు నచ్చిన న్యాయస్థానాన్ని ఎంచుకునే 'ఫోరమ్ షాపింగ్' విధానాన్ని సమర్థించుకోలేరని తేల్చిచెప్పింది. ఇలాంటి చర్యలు దేశంలోని హైకోర్టుల మధ్య అంతరాలు ఉన్నాయనే తప్పుడు భావనను పెంచుతాయని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా మేధో సంపత్తి, వాణిజ్య వివాదాలను విచారించడానికి ఒక నిర్దిష్ట హైకోర్టు (ఢిల్లీ హైకోర్టు వంటివి) మాత్రమే అత్యుత్తమమైనదనే ఆలోచన పూర్తిగా తప్పు అని, అది తప్పుడు అవగాహనతో కూడుకున్నదని స్పష్టం చేసింది. వివాదం ఎక్కడైతే మొదలైందో, ఇరు పక్షాలు ఎక్కడైతే ఉన్నాయో ఆ ప్రాంతంలోని న్యాయస్థానాలే కేసులోని వాస్తవాలను సమగ్రంగా అర్థం చేసుకోగలవని కోర్టు అభిప్రాయపడింది. మద్రాస్ హైకోర్టుకు స్వయంగా సివిల్ విచారణ చేపట్టే ఒరిజినల్ జ్యూరిస్‌డిక్షన్ ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. ఈ క్రమంలోనే సదరు కేసును తక్షణమే మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఇరు పక్షాల ప్రతినిధులు కోర్టుకు నేరుగా గానీ లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గానీ హాజరు కావచ్చని తెలిపింది. వాణిజ్య వివాదాల్లో ఢిల్లీ హైకోర్టును మాత్రమే ప్రాధాన్య వేదికగా భావించి ఇతర రాష్ట్రాల వారు సైతం అక్కడికే వెళ్లే పోకడలపై గతంలో ఢిల్లీ హైకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

రామమందిర విరాళాల లెక్కలు బయటపెట్టాలి..

న్యూఢిల్లీ: అయోధ్య రామమందిర విరాళాల వ్యవహారం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆలయానికి వచ్చిన విరాళాల దుర్వినియోగంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. విరాళాల సేకరణ, లెక్కింపు, బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియతో పాటు ఆలయ నిర్మాణ పనుల్లోనూ అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), బీజేపీ, విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ)కు చెందిన వ్యక్తుల పాత్రపైనా దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పలు ప్రశ్నలు సంధించారు.

ముందే ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదా?

2021లోనే ఆలయ విరాళాల లెక్కల్లో అవకతవకలు జరుగుతున్నాయని అప్పటి ఖాతాల అధికారి మహిపాల్ సింగ్ గుర్తించి, ట్రస్టు ప్రతినిధులు చంపత్ రాయ్, గోపాల్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లు మీడియా కథనాలు వెల్లడించాయని జైరాం రమేశ్ పేర్కొన్నారు. అయితే అక్రమాలను ప్రశ్నించిన అధికారినే విధుల నుంచి తొలగించారని ఆరోపించారు. ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఇంజినీర్ దినానాథ్ వర్మ కూడా ట్రస్టు కార్యాలయంలో పనుల కోసం 40 శాతం కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించినట్లు జైరాం ప్రస్తావించారు. ఇందుకు సంబంధించిన ఆడియో రికార్డింగ్‌ను చంపత్ రాయ్‌కు వినిపించిన తర్వాత తననే ప్రాజెక్టు నుంచి తొలగించారని వర్మ చెప్పినట్లు మీడియా కథనాలను ఉటంకించారు. ఈ ఆరోపణలపై ట్రస్టు ప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని ప్రశ్నించారు.

కుల్గామ్‌లో సీఆర్‌పీఎఫ్ శిబిరంపై ఉగ్రదాడి

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. కుల్గామ్ జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) శిబిరం సమీపంలోని చెక్‌పోస్టుపై బుధవారం దాడి చేశారు. మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారిని వెంటనే అనంతనాగ్ జిల్లాలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మధ్యాహ్నం 2.15 గంటలకు కాల్పులు

అధికారుల వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం సుమారు 2.15 గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు కుల్గామ్‌లోని సీఆర్‌పీఎఫ్ నాకా వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై అకస్మాత్తుగా కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ దాడిలో 46వ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌కు చెందిన ముగ్గురు సిబ్బంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.

సంపాదకీయం


సమాధానమే సరైన దారి!

దేశంలో ఇటీవల కనిపిస్తున్న విద్యార్థి నిరసనలను ఒక్కసారిగా పుట్టిన అసంతృప్తిగా చూడటం పొరపాటు. ఏళ్ల తరబడి పేరుకున్న ఫిర్యాదులపై ఉద్యమం నిలబడిందన్న వాదన వాస్తవం. ప్రజాస్వామ్యానికి ముప్పుందని భావిస్తే.. ముందుగా స్పందించేది విద్యార్థులే. 2015లో పుణే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు గజేంద్ర చౌహాన్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ 139 రోజుల పాటు నిరసన తెలిపారు. తర్వాత రోహిత్ వేముల ఘటనపై ఉద్యమం, జేఎన్‌యూ విద్యార్థులపై రాజద్రోహం కేసులపై నిరసనలు, నజీబ్ అహ్మద్ అదృశ్యంపై ప్రశ్నలు, వివిధ విశ్వవిద్యాలయాల్లో ఫీజుల పెంపుపై ఆందోళనల నుంచి 2012 నిర్భయ ఉద్యమం వరకూ యువత సామాజిక సమస్యలపై ఎంతగా స్పందిస్తారో చూడొచ్చు. పాలకులు ఇలాంటి నిరసనలను 'దేశ వ్యతిరేకం' అని కొట్టిపారేయడం సులువే. కానీ అలా చేస్తే సమస్య పరిష్కారం కాదని, అది రూపం మార్చుకుని మళ్లీ వస్తుందని చరిత్ర చెబుతోంది. 2026లో అలాంటి రూపమే.. వీధికెక్కిన సీజేపీ వ్యంగ్య యువ ఉద్యమం. జూన్ 6న వేలాదిగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేరారు. జూన్ 28న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షతో ఉద్యమానికి నైతిక బలం వచ్చింది. జూలై 20న పార్లమెంటు వైపు జరిగిన ప్రదర్శన ఘర్షణగా మారింది. జూలైలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఇది ఉద్యమానికి దక్కిన పెద్ద విజయమన్నది విశ్లేషకుల మాట. అయితే అధికార బీజేపీ మాత్రం, నిజమైన విద్యార్థి ఉద్యమాన్ని ప్రతిపక్షాలు రాజకీయ లాభం కోసం స్వాధీనం చేసుకున్నాయని ఆరోపించింది. ఈ వాదనలకు -కాలమే సమాధానమివ్వాలి.

ఈ తరం నిరసనల తీరులో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. జెన్ జీ యువత మీమ్స్, రీల్స్, వ్యంగ్యం, చమత్కారాన్నే రాజకీయ భాషగా మార్చుకుంది. నిరసన స్థలం కూడా వీడియోలు తీసే వేదికైంది. ఇన్‌స్టాగ్రామ్, రెడిట్, యువత నడిపే యూట్యూబ్ ఛానళ్లు రాజకీయ చర్చకు కొత్త చోటయ్యాయి. అయితే, దీన్ని "జెన్ జీ"గా ముద్ర వేసి చూడటం సరికాదన్నది విశ్లేషకుల హెచ్చరిక. ఆ పదం ఒక మార్కెటింగ్ వర్గీకరణేనని, అసలు సమస్యలు నిరుద్యోగం, పరీక్షల అవినీతి వంటివని వారి వాదన. ఈ ఉద్యమం ఇప్పుడు -ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పైకి బాణం ఎక్కుపెట్టింది. బిహార్‌లో 2025 జూన్‌లో మొదలైన ఈ ప్రక్రియ ఇప్పుడు 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించింది. ఈ సవరణ వల్ల 13 కోట్లకు పైగా పేర్లు ముసాయిదా జాబితాల నుంచి తొలగిపోయాయని నిరసనకారులు అంటున్నారు. అయితే ఎన్నికల సంఘం ఈ లెక్కను వివాదాస్పదంగా చెబుతోంది. జాబితాల కచ్చితత్వం కోసమే సవరణ చేస్తున్నామని, ఎలాంటి అక్రమాలు జరగలేదని, నిర్ణయాలన్నీ కమిషన్ ఏకగ్రీవంగా తీసుకున్నాయని వాదిస్తోంది. అయినా కేంద్రీకృత సాఫ్ట్‌వేర్ వాడకం, స్థానిక అధికారులకు పరిమిత అధికారాలు వంటి అంశాలపై విమర్శలు ఆగలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విద్యార్థి సంఘాలు, వామపక్షాలు, కాంగ్రెస్ అనుబంధ విభాగాలు, రైతు సంఘాలు వేర్వేరు చోట్ల ప్రదర్శనలు చేశాయి. యువత ఆశలు, అసంతృప్తులకు ఎన్నికలే ప్రధాన వేదిక. ఆ ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం తగ్గితే, శాంతియుత నిరసనే వారికి మిగిలే మార్గమని ఉద్యమకారులు అంటున్నారు. ఈ క్రమంలో పోలీసు చర్యలపై విమర్శలు పెరిగాయి. అక్టోబర్ 16న 'లెహరా దో తిరంగా' యాత్ర సందర్భంగా ఏఐఎస్ఏ జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిపకేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత నేహా బోరాకు శాంతి భద్రతల బాండు (పీస్ బాండ్) ఇవ్వాలని బీఎన్ఎన్ఎస్ సెక్షన్ 126 కింద నోటీసు వచ్చింది. రూ.10,000 వ్యక్తిగత పూచీకత్తు, ఒక హామీదారు కావాలని అందులో ఉంది. ఢిల్లీ హైకోర్టు ఆమె పిటిషన్‌ను కొట్టేసినా, ఆమెకు సంబంధిత పత్రాలన్నీ ఇవ్వాలని మేజిస్ట్రేట్‌కు ఆదేశాలిచ్చింది. అయినా తాను సంతకం చేయనని ఆమె స్పష్టం చేశారు. "ఎవరి శాంతిని నేను కాపాడాలి?" అని ప్రశ్నించారు. ఇది శాంతియుత నిరసన హక్కును అణచివేసే సాధనంగా మారుతోందని ఆమె ఆరోపించారు. అయితే పోలీసులు తమ వాదన వేరుగా వినిపించారు. కొందరు నిరసనకారులు విధుల్లోని సిబ్బందిపై దాడి చేశారని చెబుతున్నారు. నిషేధాజ్ఞలు ఉన్నా పదే పదే ప్రదర్శనలు జరిగాయని అంటున్నారు.

ఈ వివాదంలో తాజా మలుపు జంతర్‌మంతర్ వద్దే వచ్చింది. దశాబ్దాలుగా రైతులు, కార్మికులు, విద్యార్థులు తమ గళాన్ని వినిపించే చోటుగా ఉన్న ఆ ప్రదేశాన్ని అక్టోబర్ 11న ఢిల్లీ పోలీసులు నిర్దేశిత నిరసన స్థలంగా రద్దు చేశారు. కేంద్ర హోం శాఖ కమిటీ సిఫార్సులు, భద్రతా కారణాలు, సమీపంలోని రాయబార కార్యాలయాలు వంటివి దీనికి కారణాలుగా చెప్పారు. ఇరుకైన వారసత్వ ప్రాంతం కావడంతో మెరుగైన వసతులున్న స్థలం చూడాలని సుప్రీంకోర్టు సూచనను కూడా పోలీసులు ప్రస్తావించారు. దాని బదులు రామ్‌లీలా మైదానం, బురారీ మైదానం, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్ అనే మూడు చోట్లను ప్రకటించారు. ప్రభుత్వ వాదనలో కొంత నిజం ఉంది. నెలల తరబడి కొనసాగిన ఆందోళనలతో న్యూఢిల్లీ ప్రాంతంలో రాకపోకలు స్తంభించాయి, స్థానిక వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. ప్రజా శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత కూడా. కానీ విమర్శకుల ప్రశ్న మరో కోణంలో ఉంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గళం చేరాల్సింది అధికార కేంద్రం దగ్గరే. అందుకే నిరసనకు చోటు ఇవ్వమని అడిగితే ఉన్న చోటునే తొలగించడం సరైన సందేశం కాదని వారు అంటున్నారు. రాజ్యాంగం శాంతియుత సమావేశ హక్కును ఇస్తుంది, దానిపై న్యాయబద్ధమైన పరిమితులూ ఉంటాయి. ఈ రెండింటి మధ్య సమతూకం కుదరాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసులు, కోర్టులపై ఉంది. ఉద్యమకారులు కూడా శాంతియుత మార్గాన్ని విడవకూడదు, ఘర్షణలకు తావివ్వకూడదు. వాదనలు ఎలా ఉన్నా, ఇన్ని నెలలుగా వీధుల్లో కనిపిస్తున్న యువత ఒక వాస్తవాన్ని గుర్తు చేస్తోంది. ఉద్యోగాలు, పరీక్షల పారదర్శకత, ఓటు హక్కుపై నమ్మకం.. ఇవి నేటి తరం ఆందోళన. లాఠీలు, కేసులు, బాండ్లతో ఈ గళాన్ని కొంతకాలం తగ్గించవచ్చు, కానీ సమస్యలు తీరకపోతే అవి మరో రూపంలో తిరిగి వస్తాయి. పేపర్ లీకులకు గట్టి చట్టపరమైన పరిష్కారం, ఓటర్ల జాబితాల తొలగింపులపై పారదర్శకత, నిరసనకారులతో సంభాషణ.. ఇవే ప్రభుత్వం ముందున్న మార్గాలు. యువత హాస్యంతో, ఆశతో ప్రశ్నిస్తోంది. ఆ ప్రశ్నలకు సమాధానమివ్వడమే ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దారి.

పనికొచ్చే పలుకు



నా కోసమే నేను

ఒక నాటక రిహార్సల్ హాల్. దర్శకుడు నటులందరినీ ఒక ప్రశ్న అడిగారు: "మీరు ఎవరి కోసం నటిస్తున్నారు?" కొందరు "అమ్మ కోసం" అన్నారు, కొందరు "కుటుంబం కోసం" అన్నారు. చివరగా ఒక యువ నటి లేచి, "నిజం చెప్పాలంటే, నా కోసమే నటిస్తున్నాను" అని చెప్పింది. గదిలో నిశ్శబ్దం. తర్వాత అందరి మెప్పు. ఆమె కేట్ విన్స్‌లెట్ అని, తన కెరీర్ తొలి రోజుల్లో జరిగిన సంఘటనగా ఆమె ఒక ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారని వార్తలు చెబుతున్నాయి. టైటానిక్‌తో ప్రపంచానికి తెలిసిన ఈ నటి ఆస్కార్, ఎమ్మీ, బాఫ్టా, గోల్డెన్ గ్లోబ్, గ్రామీవంటి పురస్కారాలు అందుకున్నారు.

ఈ మాట వెనుక ఉన్న విశ్లేషణ

"అందరినీ ఎప్పుడూ సంతృప్తి పరచడం ఎవరికీ సాధ్యం కాదు" అనే ఆమె భావనలో ఒక లోతైన సత్యం ఉంది. మనం చేసే చాలా పనులు నిజానికి ఎవరో ఒకరి మెప్పు కోసమే. బంధువులు ఏమంటారో, సోషల్ మీడియాలో ఎంతమంది లైక్ చేస్తారో, ఆఫీసులో మేనేజర్ ఏం అనుకుంటారో అని మనం ఆలోచిస్తూ జీవిస్తాం. ఇక్కడ ఒక ప్రమాదం ఉంది. మెప్పు కోసం చేసిన పని విఫలమైతే నింద ఇతరులపైకి వెళ్తుంది. "వాళ్లే కారణం" అన్న భావన పెరిగి, మనం ఏమీ నేర్చుకోలేం. కానీ మన కోసం మనం చేసిన పని విఫలమైతే, బాధ్యత మనదే అన్న అవగాహన వస్తుంది. అదే మెరుగుదలకు మొదటి మెట్టు. కేట్ చెప్పిన "స్వీయ బాధ్యతే స్వేచ్ఛ" అంటే ఇదే.

మీ జీవితంలో ఎలా అమలు చేయాలి?

ప్రతి పనికి ముందు ఒక ప్రశ్న వేసుకోండి. "ఇది నేను ఎవరి కోసం చేస్తున్నాను?" సమాధానం "నా లక్ష్యం కోసం" అయితే ముందుకు వెళ్లండి. "ఎవరో ఏమనుకుంటారో అని" అయితే ఒక్క నిమిషం ఆగండి.

విఫలమైనప్పుడు ఒక్క వాక్యం రాయండి. "ఈసారి నేను ఏం మార్చి ఉండాలి?" అని. కారణాలను ఇతరులపై కాకుండా మీ చేతుల్లో ఉన్న వాటిపై వెతకండి.

ఇతరుల అభిప్రాయాలను వడపోయండి. అందరి మాటలూ సమానం కావు. మిమ్మల్ని నిజంగా అర్థం చేసుకునే ఇద్దరు ముగ్గురి సలహాను విలువైనదిగా తీసుకోండి. మిగతా శబ్దాన్ని తగ్గించండి.

వారంలో ఒక పనిని కేవలం మీ కోసం చేయండి. ఎవరికీ చూపించకుండా, పోస్ట్ చేయకుండా. పాట పాడడం, పుస్తకం చదవడం, ఏదైనా నేర్చుకోవడం. అది మీ ఆనందానికి మీరే మూలం కావడం నేర్పుతుంది.

ఒక జాగ్రత్త

స్వీయ బాధ్యత అంటే ఇతరుల మాటలను పూర్తిగా పట్టించుకోకపోవడం కాదు. సలహా వినాలి, విమర్శ నుంచి నేర్చుకోవాలి. కానీ తుది నిర్ణయం, దాని ఫలితం ఎప్పుడూ మన భుజాలపైనే ఉంటాయి.

మెప్పు కోసం జీవించేవారు ప్రతి చప్పట్లకూ బానిసలవుతారు. తన కోసం జీవించేవారు చప్పట్లు ఆగినా ముందుకు సాగుతారు. మీరు ఎవరి కోసం నడుస్తున్నారో ఈ రోజే నిర్ణయించుకోండి.


ఐజెన్‌కోట్‌కు అసలు పరీక్ష



ఇజ్రాయెల్ రాజకీయాలు మరో కీలక మలుపు తిరిగాయి. అక్టోబర్ 27న జరిగిన సాధారణ ఎన్నికల్లో ఏ శిబిరానికీ స్పష్టమైన మెజార్టీ రాలేదు. 120 మంది సభ్యుల పార్లమెంటు 'నెసెట్'లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సింది 61 మంది మద్దతు. ఫలితాల ప్రకారం ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నాయకత్వంలోని లికుడ్ పార్టీకి సుమారు 27 స్థానాలు, మాజీ సైనిక దళాల అధిపతి గాడీ ఐజెన్‌కోట్ నేతృత్వంలోని 'యషార్' పార్టీకి 21 స్థానాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు ఐజాక్ హెర్జాగ్ వివిధ పార్టీలతో చర్చలు జరిపారు. నవంబర్ 7, 8 తేదీల్లో ఆయన ప్రభుత్వం ఏర్పాటు బాధ్యతను ఐజెన్‌కోట్‌కు అప్పగించారు. ఐజెన్‌కోట్‌ను 67 మంది సభ్యులు సిఫార్సు చేయగా, నెతన్యాహుకు 46 మంది మాత్రమే మద్దతు ఇచ్చారు. ఏడుగురు సభ్యుల ఒక పార్టీ ఎవరినీ సిఫార్సు చేయలేదు. కూటమి ఏర్పాటుకు ఐజెన్‌కోట్‌కు 28 రోజుల గడువుంది. అవసరమైతే మరో 14 రోజులు పొడిగించవచ్చు. ఇది నెతన్యాహుకు పెద్ద ఎదురుదెబ్బే. ఇజ్రాయెల్ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఆయన ఇంకా ఓటమిని అంగీకరించలేదు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, అరబ్ పార్టీలకు విదేశీ నిధులు అందాయని ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు బహిరంగంగా రుజువులు చూపలేదని వార్తా సంస్థలు చెబుతున్నాయి. ఆయన విశాల 'జాతీయ ఐక్య ప్రభుత్వం' ఆలోచనను ముందుకు తెస్తున్నారు. ఈ పరిణామాన్ని అరబ్ దేశాల టీవీ ఛానళ్లు ప్రముఖంగా ప్రసారం చేశాయి. అల్ జజీరా, అల్ అరేబియా, స్కై న్యూస్ అరేబియా వంటి ఛానళ్లు ఐజెన్‌కోట్ ముందున్న రాజకీయ సవాళ్లపై లోతైన విశ్లేషణలు ఇచ్చాయి. ఇరాన్ అనుకూల ఛానళ్లు కూడా తమ దృష్టికోణంలో స్పందించాయి. ఈ అరబ్ ఛానళ్ల ఆసక్తికి కారణం ఉంది. ఈసారి ఇజ్రాయెల్‌లోని అరబ్ పార్టీలు 19 స్థానాలు గెలుచుకున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే ఈ ప్రభుత్వ ఏర్పాటులో వారి పాత్ర కీలకం.

అయితే ఐజెన్‌కోట్ ముందున్న దారి సులువు కాదు. ఆయనకు సిఫార్సు చేసిన 67 మందిలో అరబ్ పార్టీల సభ్యులు ఉన్నారు. కానీ ఆయన కూటమి ప్రభుత్వంలో అరబ్ పార్టీలను చేర్చుకోబోనని ముందే స్పష్టం చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. దాంతో ఆయన ముందు మూడు మార్గాలు కనిపిస్తున్నాయి. మొదటిది, అరబ్ పార్టీల బయటి మద్దతుతో మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటు. 'జాయింట్ లిస్ట్' నాయకుడు అహ్మద్ తిబీ ఇదే సూచిస్తున్నారు. నెతన్యాహు ప్రభుత్వాన్ని దించడమే ప్రధాన లక్ష్యం కావాలని, దానికి 'రాజకీయ ధైర్యం' అవసరమని అన్నారు. మన్సూర్ అబ్బాస్ నేతృత్వంలోని యునైటెడ్ అరబ్ లిస్ట్ (రాఅమ్) అధికారిక ఒప్పందం లేకపోయినా మద్దతివ్వడానికి సిద్ధంగా ఉందని అల్ అరేబియా ఛానల్ పేర్కొంది. అబ్బాస్ ఇప్పటికే ఐజెన్‌కోట్‌తో, ప్రతిపక్ష నేత యాయిర్ లాపిడ్‌తో చర్చలు జరిపారని ఆ ఛానల్ చెప్పింది. 2021లో ఏర్పడిన నఫ్తాలీ బెన్నెట్-లాపిడ్ ప్రభుత్వంలో ఈ పార్టీ భాగమైన సంగతి గుర్తు చేసుకోవాలి. రెండో మార్గం, కఠిన సంప్రదాయవాద యూదు పార్టీలతో ఒప్పందం చేసుకోవడం. మూడోది, నెతన్యాహు శిబిరంలోని కొన్ని వర్గాలను కలుపుకుని 'జాతీయ ఐక్య ప్రభుత్వం' ఏర్పాటు చేయడం. కానీ ప్రతి మార్గంలోనూ ముళ్లున్నాయి. ప్రతిపక్ష నేత అవిగ్డోర్ లీబర్‌మన్ అరబ్ పార్టీల ఓట్లపై ఆధారపడే ఎలాంటి ప్రభుత్వాన్నీ వ్యతిరేకిస్తున్నారని స్కై న్యూస్ అరేబియా చానల్ గుర్తు చేసింది. హమాస్ విషయంలో అబ్బాస్ వైఖరి కూడా కొంత వివాదాస్పదమైందని కొన్ని ఇజ్రాయెలీ నివేదికలు అంటున్నాయి. మైనారిటీ ప్రభుత్వం సాధ్యం కావాలంటే, అరబ్ పార్టీలతో పాటు కొన్ని మతపరమైన పార్టీలు ఓటింగ్‌కు దూరంగా ఉండాలని విశ్లేషకుడు ఇస్మత్ మన్సూర్ వివరించారు. నెతన్యాహు రాజకీయ ఎత్తులతో లేదా భద్రతా ఉద్రిక్తతలతో ఈ ప్రక్రియను అడ్డుకోకముందే త్వరగా కూటమి ఏర్పాటు చేయాలన్నది ఆయన సలహా. ఇదంతా సిద్ధాంత విభేదాలను పక్కన పెట్టి, 'నెతన్యాహును తొలగించడం' అనే ఒకే లక్ష్యంతో విభిన్న శక్తులు కలవగలవా? అనే ప్రశ్నకు సమాధానం వెతుకుతోంది. ఈ చర్చలో ఇంకో సున్నితమైన కోణం ఉంది. అరబ్ సమాజంపై నెతన్యాహు పదేపదే చేస్తున్న వ్యాఖ్యలను ఇరాన్ అనుకూల ఛానళ్లు ప్రస్తావించాయి. అరబ్ పార్టీలు ఐజెన్‌కోట్ ప్రభుత్వానికి మద్దతిస్తే అవి దేశాన్ని 'లోపలి నుంచే నాశనం చేస్తాయి' అని నెతన్యాహు గతంలో అన్నట్లు వాటి కథనం. దానికి ప్రతిగా నెతన్యాహు సమాజంలో విభజనలు సృష్టిస్తున్నారని ఐజెన్‌కోట్ ఆరోపించారు. ఇజ్రాయెలీ పౌరులైన అరబ్బులు 'విధేయతా పరీక్ష' ఎదుర్కొంటున్నారని కొన్ని విశ్లేషణలు అంటున్నాయి. అరబ్ పౌరులు ఓటు వేసింది మార్పు కోసమే, వారి ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అబ్బాస్ భావిస్తున్నారని కథనాలు చెబుతున్నాయి.

ఈ రాజకీయ సందిగ్ధతకు అంతర్జాతీయ నేపథ్యం కూడా తోడైంది. నవంబర్ 3న, అంటే అమెరికా మధ్యంతర ఎన్నికల రోజున, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రకటన చేశారు. ఇజ్రాయెల్‌కు ఏటా ఇస్తున్న సుమారు 4 బిలియన్ డాలర్ల సహాయాన్ని ఈ ఏడాది తర్వాత నిలిపివేస్తామని చెప్పారు. ఇది తాను, నెతన్యాహు కుదుర్చుకున్న ఒప్పందమని, అయితే ఆయుధాల అమ్మకాలు కొనసాగుతాయన్నారు. ఇరాన్ అనుకూల చానల్ అల్-ఆలం దీన్ని అమెరికా 'నెతన్యాహుకు దూరమవుతోంది' అన్న కోణంలో చూపింది. కానీ అసలు ప్రకటన స్వరం వేరు. ఇది నెతన్యాహుతో కలిసి తీసుకున్న నిర్ణయమని ట్రంప్ చెప్పారు. నెతన్యాహు కూడా గతంలో అమెరికా సైనిక సహాయాన్ని క్రమంగా తగ్గించుకునే అవసరం గురించి బహిరంగంగా మాట్లాడిన సంగతి ఉంది. ఆ ప్రకటనపై అనేక సందేహాలున్నాయి. ఒబామా కాలంలో 2016లో కుదిరిన ఒప్పందం ప్రకారం ఏటా 3.8 బిలియన్ డాలర్ల సహాయం 2028 వరకు ఉంది. అలాగే సహాయ నిధులను కాంగ్రెస్ మంజూరు చేస్తుంది, అధ్యక్షుడు ఒక్కరే నిర్ణయించలేరు. అందువల్ల నిపుణులు ఈ కోత గడువు ప్రకారం పూర్తిగా అమలవుతుందా? అని ప్రశ్నిస్తున్నారు. అమెరికా కాంగ్రెస్ ఇప్పుడు డెమోక్రాట్ల చేతిలోకి వెళ్లింది. అక్కడి డెమోక్రాట్లలో చాలామంది సైనిక సహాయంపై షరతులు పెట్టాలనే వైఖరితో ఉన్నారు. కాబట్టి ఇజ్రాయెల్ కొత్త ప్రభుత్వం ఎవరి చేతిలోవున్నా, అమెరికాతో సంబంధాల స్వభావం మారే అవకాశాలు ఎక్కువే. ఈ పరిణామాలన్నీ ఇజ్రాయెల్‌కు కీలక సమయంలో వచ్చాయి. గాజా, లెబనాన్, ఇరాన్ చుట్టూ ఉన్న ఉద్రిక్తతల నీడలో దేశం రాజకీయంగా తీవ్రంగా చీలిపోయి ఉంది. భద్రతా సవాళ్ల మధ్య స్థిరమైన ప్రభుత్వం కావాలని ప్రజలు కోరుకుంటారు. కానీ ఏ ప్రభుత్వం ఏర్పడినా అది సులువుగా నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. ఐజెన్‌కోట్ గడువులోగా అవసరమైన మద్దతు కూడగట్టలేకపోతే, అధ్యక్షుడు మరొకరికి అవకాశం ఇవ్వవచ్చు. ఆ అవకాశం మళ్లీ నెతన్యాహుకు రావచ్చు. అన్ని ప్రయత్నాలూ విఫలమైతే నెసెట్ రద్దయి మళ్లీ ఎన్నికలు జరుగుతాయి. అంటే రాబోయే కొన్ని వారాలు ఇజ్రాయెల్ ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలం. భిన్న శక్తులను ఒకే గొడుగు కిందికి తెచ్చే సామర్థ్యం ఐజెన్‌కోట్‌కు ఉందా, సైద్ధాంతిక విభేదాలను పక్కన పెట్టడానికి ప్రతిపక్షాలు సిద్ధమా, నెతన్యాహు తన రాజకీయ అనుభవంతో ఈ ప్రక్రియను అడ్డుకోగలరా.. వీటికి సమాధానాలు త్వరలో తెలుస్తాయి. ఏదేమైనా, పౌరులందరి ఓటుకు విలువ ఇచ్చే వ్యవస్థను నిలబెట్టుకోవడమే పరీక్షలో అసలైన విజయం! ■



ఉదయం మన రోజుకు తొలి పుటలాంటిది. కళ్లు తెరవగానే ఫోన్ తీస్తే, ఇతరుల సందేశాలు మన ఆలోచనల్ని ఆక్రమించేస్తాయి. అలా కాకుండా మొదటి కొన్ని గంటలను మీకోసమే మీరు కేటాయించండి. ఆ సమయంలో కఠినమైన వ్యాయామం చేయండి, కొత్త విషయం నేర్చుకునేందుకు చదవండి, మీ ఆలోచనలను రాయండి. అన్నింటికన్నా కష్టమైన పనిని ముందే పూర్తి చేయండి. అప్పుడు మనసు తేలికవుతుంది, ఏకాగ్రత పెరుగుతుంది. రోజంతా మిగిలిన పనులు సులువుగా సాగుతాయి. ఉదయాన్ని గెలిచినవాడు రోజునూ గెలుస్తాడు.

-మహాదేవ

వింతల్లో వింతలు

బీన్‌ను కదిలిద్దాం!



అమెరికాలోని చికాగో మిలీనియం పార్క్‌లో వందల మంది గుమిగూడారు. లక్ష్యం ఏంటంటే, అక్కడి ప్రసిద్ధ 'క్లౌడ్ గేట్' (ది బీన్) శిల్పాన్ని ఏడంగుళాలు ఎడమవైపు నెట్టడం! లోపల ఒక మనిషి చిక్కుకున్నాడని, కింద తలుపు ఉందని, అతనికి ఊరగాయ ఇవ్వాలని నిర్వాహకుల సరదా సిద్ధాంతం. సుమారు 250 మంది ఒక్కసారి తోసినా శిల్పం ఇంచు కూడా కదల్లేదు. ఒక నిర్వాహకుడు మొదట "ఒక అంగుళం కదిలింది" అని ప్రకటించి, తర్వాత "అసలు కదల్లేదు" అని సరిదిద్దుకున్నాడు. కదలకపోయినా అందరూ నవ్వుతూ ఇంటికెళ్లారు.

సౌత్ బాక్సాఫీస్ దగ్గర 'రామాయణ' అరుదైన ఫీట్!



ఇప్పుడు భారతదేశం అంతా ఓ రేంజ్ లో సెన్సేషన్ ని సెట్ చేస్తున్న లేటెస్ట్ సినిమానే 'రామాయణ'. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్, సాయి పల్లవి కన్నడ రాకింగ్ స్టార్ యష్ ల కలయికలో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కించిన ఈ ఎపిక్ సినిమా రికార్డు వసూళ్లు రాబడుతుంది. అయితే కేవలం హిందీలోనే కాకుండా దక్షిణాది భాషలు మార్కెట్ లో కూడా రామాయణ స్ట్రాంగ్ వసూళ్లు రాబడతూ ఉండడం విశేషం. అయితే లేటెస్ట్ గా రామాయణ దక్షిణాది మార్కెట్ లో 100 కోట్ల నెట్ వసూళ్లు అందుకున్నట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు, తమిళ్ అలాగే కన్నడ, మలయాళ డబ్బింగ్ వెర్షన్ లలో కలిపి ఈ సినిమా 100 కోట్ల వసూళ్లు అందుకున్న మొదటి హిందీ సినిమాగా నిలిచిందట. దీనితో రామాయణ సినిమా ఈ అరుదైన ఫీట్ ని కూడా అందుకుంది అని చెప్పవచ్చు. మరి ఫైనల్ రన్ లో ఈ సినిమా ఎక్కడ వరకు వెళ్లి ఆగుతుందో చూడాలి. ఇక ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్, కాజల్ అగర్వాల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

మరోసారి సింగర్‌గా మారిన బాలయ్య!



నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ఇప్పుడు తన హిట్ దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న సాలిడ్ ప్రాజెక్ట్ దాదా కోసం అందరికీ తెలిసిందే. నందమూరి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ స్టైలిష్ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ చిత్రం నుంచి రీసెంట్ గానే చిత్ర యూనిట్ ఫస్ట్ సింగిల్ ని కూడా అనౌన్స్ చేశారు. ఈ నవంబర్ 13న సాలిడ్ ఐటెం సాంగ్ ని రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఖరారు చేయగా ఇప్పుడు మరో సర్ప్రైజ్ అప్డేట్ బయటకి వచ్చింది. ఈ పాటని స్వయంగా బాలయ్యనే పాడినట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. దీనితో ఫ్యాన్స్ లో ఈ పాట పట్ల మరింత ఆసక్తి నెలకొంది. అయితే బాలయ్య గతంలో పైసా వసూల్ కి టైటిల్ సాంగ్ ని పాడిన సంగతి తెలిసిందే. మళ్ళీ ఇన్నాళ్లకు తాను సింగర్ గా మారారు. ఇక థమన్ ఈసారి ఎలాంటి ట్రీట్ అందిస్తాడో చూడాలి. ఈ సినిమాని వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తుండగా ఈ డిసెంబర్ 24న గ్రాండ్ గా విడుదలకి రాబోతుంది.

'రౌడీ జనార్ధన' ఈ ఏడాది లేనట్టేనా?

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'రణబాలి'కి మంచి కామెంట్స్ అందుకుంది కానీ అనుకున్న రేంజ్ బాక్సాఫీస్ సక్సెస్ కాలేదు. దీనితో ఇక అన్ని అంచనాలు నెక్ట్స్ సినిమా 'రౌడీ జనార్ధన' పై వినిపించాయి. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రవికిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ ఇంటెన్స్ యాక్షన్ డ్రామా పట్ల గట్టి అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి మేకర్స్ మొదట ఈ సినిమాని కూడా ఈ ఏడాదిలోనే విడుదలకి ఖరారు చేశారు కానీ ఇప్పుడు ఈ ఏడాదిలో రిలీజ్ కష్టం లానే కనిపిస్తుంది. ఆల్రెడీ ఏడాది పూర్తి కావస్తుంది. దాదాపు అన్ని స్లాట్స్ లో కూడా పలు సినిమాలు లాక్ అయ్యాయి. దీనితో ఇంత తక్కువ టైం లో ఈ సినిమా రావడం ఒకింత కష్టమే అనుకోవచ్చు. మరి వీటితో రౌడీ జనార్ధన ఎప్పుడు వస్తాడో చూడాలి. ఇక ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా దిల్ రాజు నిర్మాణం వహిస్తున్నారు.




హాయ్ స్టార్!




'సీన్'పై మహేశ్ ప్రశంసల జల్లు..

బాక్సాఫీస్ దగ్గర సూర్య హవా కొనసాగుతోంది. జితూ మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కిన క్రైమ్ కామెడీ చిత్రం 'సీన్' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ వసూళ్ల వేటలో దూసుకుపోతోంది. నవంబర్ 6న విడుదలైన ఈ సినిమా కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా సూర్య తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న సినిమాకు తాజాగా టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు నుంచి మరో అరుదైన ప్రశంస లభించింది. సినిమా చూసిన ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకుంటూ చిత్రబృందంపై ప్రశంసల వర్షం కురిపించారు. 'సీన్' అద్భుతమైన చిత్రమని, ఎంతో కూల్‌గా, తెలివిగా, సరదాగా సాగిపోయిందని మహేశ్ కొనియాడారు. ముఖ్యంగా సూర్య తన పాత్రలో అసాధారణమైన నటన కనబరిచారని ప్రశంసించారు. నజ్రియా, నస్లేన్ కూడా తమ నటనతో ఆకట్టుకున్నారని పేర్కొన్నారు. దర్శకుడు జితూ మాధవన్ రచన, తెరకెక్కించిన విధానం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, సినిమాలోని ప్రతి విభాగం ప్రత్యేకంగా నిలిచిందని మహేశ్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిన చిత్రమిదని సిఫార్సు చేశారు. ఓవైపు భారీ వసూళ్లు.. మరోవైపు అగ్ర కథానాయకుల ప్రశంసలు.. ఇలా 'సీన్' విజయోత్సాహం రెట్టింపవుతోంది. సూర్య ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్ చేరినట్లేనని అభిమానులు సంబరపడుతున్నారు.



రస్సెల్ బ్రాండ్‌కు పదిన్నరేళ్ల జైలు శిక్ష!



ప్రముఖ హాలీవుడ్ నటుడు రస్సెల్ బ్రాండ్ కు యూకే కోర్టు పదిన్నరేళ్ళ జైలు శిక్ష విధించింది. 'ఇరవై యేళ్ళ క్రితం రస్సెల్ బ్రాండ్ లైంగిక నేరాలకు పాల్పడ్డాడని కోర్టు నిర్ధారణకు వచ్చింది. యుక్తవయసులో మహిళలంటే ఏ మాత్రం గౌరవం లేని రస్సెల్ బ్రాండ్ ఓ మహిళపై అత్యాచారం చేయడంతో పాటు మరో ముగ్గురిపై లైంగికపరమైన దాడికి పాల్పడ్డాడని కోర్టు నిర్ధారించింది. దాంతో ఆయనపై సోమవారం తీర్పు వెలువడింది. ఎనిమిదిమంది పురుషులు, నలుగురు మహిళా జడ్జీలు ఉన్న బెంచ్ ఈ తీర్పును ఇచ్చింది. రస్సెల్ బ్రాండ్‌పై ఉన్న ఆరు కేసులకు గానూ నాలుగింటిలో ఆయన దోషిగా నిర్ధారితమయ్యారు.

రియాలిటీ టెలివిజన్ షో 'బిగ్ బ్రదర్స్ బిగ్ మౌత్'కు హోస్ట్ గా వ్యవహరించిన రస్సెల్ ఎడ్వర్డ్ బ్రాండ్‌కు మంచి గుర్తింపు వచ్చింది. 2007లో రస్సెల్ 'సెయింట్ ట్రినియన్స్' చిత్రంలో కీలకమైన పాత్రను పోషించారు. ఆ తర్వాత ఆయన అనేక హాలీవుడ్ చిత్రాలలో నటించారు. మూడు బ్రిటిష్ కామెడీ అవార్డులతో పాటు బాఫ్టా అవార్డుకు నామినేషన్ పొందారు. వృత్తిపరమైన, వ్యక్తిగతమైన జీవితంలోని వివాదాస్పద చర్యలు, నిర్ణయాల వల్ల ఆయన తరచూ వార్తలలో నానుతుండేవారు. తాజాగా పడిన శిక్షలో మూడింట రెండు పంతులు అనుభవించిన తర్వాత లైసెన్స్‌పై రస్సెల్ విడుదలయ్యే ఆస్కారం ఉంది.

విడుదలకు ఒక్కరోజు ముందు 'అ' వాయిదా!




నవంబర్ సెకండ్ వీకెండ్‌లో విడుదల కావాల్సిన సినిమాల జాబితా పెద్దగానే ఉంది. దీపావళి కానుకగా గత గురు, శుక్రవారాల్లో కేవలం నాలుగు సినిమాలు విడుదలైతే అందులో మూడు డబ్బింగ్ కాగా, ఒక్కటే స్ట్రయిట్ తెలుగు సినిమా. కానీ ఈ వీకెండ్‌లో ఒక్కటి తప్ప అన్నీ స్ట్రయిట్ తెలుగు సినిమాలే. ఇందులో చెప్పుకోదగ్గ సినిమాలు పెద్దగా లేకపోయినా... విడుదల అవుతున్న సినిమాలు ఎక్కువ ఉండటం విశేషం. ఇప్పటికే శర్వానంద్ హీరోగా సంపత్ నంది తెరకెక్కించిన 'భోగి' సినిమా వాయిదా పడింది. అనుకున్న సమయంలో ఈ సినిమా సెన్సార్ కాకపోవడం, రివైజింగ్ కమిటీ సర్టిఫికెట్ ఇచ్చే సరికీ పుణ్యకాలం కాస్త గడిచిపోవడంతో ఈ సినిమాను మేకర్స్ వాయిదా వేసుకున్నారు. అలానే 'రోమియో జూలియట్' మూవీ మరోసారి వాయిదా పడిన విషయాన్ని చిత్రంగా 'డార్క్ చాక్లెట్' మూవీ ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో బిందు మాధవి చెప్పారు. అలానే ఈ నెల 13న రావాల్సిన శివ కందుకూరి 'టాల్‌మ్ పౌడర్' గురించి ఎలాంటి అప్ డేట్ లేదు. ఆ సినిమా కూడా వాయిదా పడిందనే అనుకోవాలి.తాజాగా తమ 'అ'సినిమాను కూడా వాయిదా వేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.

రాహుల్ విజయ్, అర్చనా అయ్యర్ ప్రధాన పాత్రల్లో కనకరాపు తాసంగి, అభిషేక్ కె, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బి.హెచ్ నిర్మించిన చిత్రం 'అ'. ఈ సినిమాకి సాయి బాలి దర్శకత్వం వహించారు. కొద్దిరోజుల క్రితం ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్ సైతం జరిగింది. నందినీరెడ్డి, వంశీ నందిపాటి, ఆకాశ్ పూరి, శివానీ, శివాత్మిక రాజశేఖర్ తదితరులంతా ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కానీ విడుదలకు ఒక్క రోజు ముందు ఈ వాయిదా విషయాన్ని మేకర్స్ ప్రకటించడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయితే కూడా గురు, శుక్ర, శనివారాల్లో తొమ్మిది సినిమాలు విడుదల కాబోతున్నాయి.

'మాతృభూమి' ట్రైలర్ ఏదీ సల్మాన్ భాయ్?

సల్మాన్ ఖాన్ నటించి, నిర్మించిన 'మాతృభూమి' చిత్రానికి మొదటి నుంచి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. అపూర్వ లఖియా దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నిర్మించిన ఈ చిత్రంలో చిత్రాంగద సింగ్, ముఖేశ్ రిషి, అంకుర్ భాటియా, జేన్ షా, అఖిలాష్ చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషించారు. భారత్ - చైనా సైనికుల మధ్య జరిగి ఘర్షణ నేపథ్యంలో రూపుదిద్దుకున్న ఈ సినిమాకు మొదట 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అనే పేరు పెట్టారు. ఆ తర్వాత దీనికి 'మాతృభూమి' అనే నామకరణం చేశారు. ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన ఈ సినిమా పలుమార్లు వాయిదా పడింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను నవంబర్ 6న మీడియా ప్రతినిధుల కోసం ప్రదర్శించారు. ఆ సమావేశంలో సల్మాన్ ఖాన్ సైతం పాల్గొన్నాడు. ఈ ట్రైలర్ ను దీపావళి కానుకగా నవంబర్ 8న సోషల్ మీడియాలో పోస్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ చెప్పారు. అయితే పండగ వెళ్ళి రెండు రోజులు గడిచినా దీనికి సంబంధించిన వివరాలను దర్శక నిర్మాతలు తెలియచేయ కుండా మౌనం వహించారు. దాంతో నెటి జన్స్ 'మాతృభూమి'ట్రైలర్ ఎక్కడా? అంటూ ప్రశ్నిస్తున్నారు.



ప్రభుత్వం చెప్పడంతో 'మాతృభూమి' సినిమా కథను మార్చామని జరుగుతున్న ప్రచారంలో ఎంతమాత్రం నిజంలేదని ట్రైలర్ ఆవిష్కరణ రోజున సల్మాన్ ఖాన్ స్పష్టం చేశారు. తమ చిత్రం సైనికులు, వారి కుటుంబాలు ఎదుర్కొనే పరిస్థితుల చుట్టూ తిరుగుతుందని, ఇరు దేశాల వైపు ఉన్న సైనికుల నిజజీవితాలను ఇందులో చూపించామని ఆయన పేర్కొన్నారు. ఇందులో ఎవరి పట్ల నెగెటివిటీని చూపించలేదని అన్నారు. ఇప్పుడీ సినిమాను డిసెంబర్ 4న విడుదల చేయబోతున్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం విజయవంతంగా ప్రదర్శితమౌతున్న 'రామాయణ' ట్రైలర్ విషయంలోనూ ఇదే జరిగింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూలై 18న మీడియా ప్రతినిధులకు, ప్రత్యేక ఆహ్వానితులకు ప్రదర్శించారు. అయితే ఆ వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయలేదు. అధికారికంగా 'రామాయణం' ట్రైలర్ జూలై 30న పబ్లిక్ డొమైన్ లో పెట్టారు. మరి 'మాతృభూమి' ట్రైలర్ ఎప్పుడు జనం ముందుకు వస్తుందో చూడాలి.